


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక :96 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 05-04-2026 పేజీలు :12 వెల :03/-


రాజస్థాన్‌కు రెండో విజయం








## అమరావతి గెలిచింది -సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అత్యున్నత చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌కు శనివారం సీఎం చంద్రబాబు ఫోన్ చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిని రాష్ట్ర ఏకైక, శాశ్వత రాజధానిగా స్థిరపరుస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లు అమోదం పొందడంపై సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవ వల్లనే అమరావతికి నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు, భద్రత లభించాయని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదంతో రాజధాని విషయంలో గతంలో ఉన్న సందిగ్ధతలకు శాశ్వతంగా తెరపడిందని సీఎం స్పష్టం చేశారు.

## ఇంకా 48 గంటలే -ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి హెచ్చరించారు. ఇరాన్ దారికి రాకపోతే మరో 48 గంటల తరువాత బీభత్సం తప్పదని అన్నారు. హోర్ముజ్‌పై డీల్ కోసం గతంలో విధించిన ఏప్రిల్ 6వ తేదీ డెడ్‌లైన్‌ను ట్రంప్ ఇరాన్‌కు గుర్తుచేశారు. డెడ్‌లైన్ తరువాత తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. ఇక యుద్ధం ముగింపు దిశగా పాక్‌లో చర్చలకు తాము హాజరుకాబోమని ఎప్పుడూ చెప్పలేదని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్జీ తాజాగా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. పాక్ మధ్యవర్తిత్వంపై కృతజ్ఞతతో ఉన్నామని కూడా అన్నారు.

## బీజేపీ విజయం ఖాయం: మోదీ



తిరువనంతపురం: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్ల మున్సిపాలిటీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో కూడా నిజం లేదని స్పష్టం చేశారు.

## ఈనామ్-2లో సాంకేతిక సమస్య



మ్యానువల్‌గా టెండర్ ప్రక్రియ రైతులు పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ఈనామ్-2 విధానం సక్రమంగా జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఈవిధానం అమలులో సాంకేతిక కార ణాలు చోటు చేసుకోకపోవడంతో పంట ఉత్పత్తుల విక్రయాలకు సంబం ధించి టెండర్ ప్రక్రియ నిలిచిపోయే పరిస్థితి ఎదుర్కొంది. దీంతో కర్నూలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేషగిరిశెట్టి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, శివన్న, నగేష్‌తో పాటు అకౌంటెంట్ కిషన్‌రెడ్డి మ్యానువల్ పద్ధతిలో టెండర్ ప్రక్రియను నిర్ణయించేందుకు వెంటనే నిర్ణయం తీసుకున్నారు. పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు వెంటనే కొన సాగాయి. రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజాస్వామ్యం గెలిచింది

**- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన**



రామకృష్ణాపూర్,ఏప్రిల్4 రాష్ట్రంలో ప్రజాస్వామ్యం గెలిచిందనడానికి క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలే నిదర్శనమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన అన్నారు. శనివారం రామకృష్ణాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఐ అభ్యర్థులను ప్రజలు ఎన్నుకున్నప్పటికీ మంత్రి వివేక్ అనేక ప్రలోభాలకు గురిచేసి, బీఆర్ఎస్ నాయకులపై, తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. చివరికి ప్రజాతీర్పు ముందు ఇవన్నీ పటాపంచలయ్యాయని అన్నారు. తెలంగాణ సాధన కోసం జైళ్లకు వెల్లి న చరిత్ర బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలకు ఉందన్నారు.

## నిత్యావసరాల నౌకలకు అనుమతి



టెహ్రాన్: హొర్ముజ్ జల సంధి గుండా తమ దేశ ఓడరేవులకు నిత్యావసర వస్తువులను తీసుకువెళ్లే నౌకల రాకపోకలకు ఇరాన్ అనుమతి ఇచ్చినట్లు శనివారం ఆ దేశ వార్తా సంస్థ తస్నిమ్ తెలిపింది. ప్రస్తుతం ఒమన్ గల్ఫ్‌లో ఉన్న నౌకలతో సహా ఇరాన్ ఓడరేవులకు వెళ్లే నౌకలు ఈ జలసంధి గుండా ప్రయాణించడానికి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆ వార్తాసంస్థ తెలిపింది.

## 160 శత్రు డ్రోన్లను కూల్చేశాం: ఇరాన్



టెహ్రాన్: శత్రు దేశాలకు చెందిన సుమారు 160కి పైగా డ్రోన్లను కూల్చివేసినట్లు ఇరాన్ కమాండర్ ప్రకటించారు. ఐఆర్ఎన్ఏ న్యూస్ ఏజెన్సీ దీనిపై ప్రకటన చేసింది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు చెందిన అనేక అడ్వాన్స్‌డ్ ఫైటర్ విమానాలు, డజన్ల సంఖ్యలో క్రూయిజ్ మిస్సైళ్లను, 160కిపైగా డ్రోన్లను కూల్చివేసిన్లు బ్రిగేడియర్ జనరల్ అలీరెజా ఇల్‌హమీ తెలిపారు. శత్రు దేశాలకు చెందిన వాటిల్లో హెర్మీస్ డ్రోన్లు, లూకాస్ మానవరహిత విమానాలు కూడా ఉన్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరానీ సైనికులు శత్రు దేశాలకు చెందిన యుద్ధ విమానాలు, డ్రోన్లను కూల్చేందుకు రెఢీ ఉన్నట్లు నేషనల్ ఎయిర్ డిఫెన్స్ ప్రధాన కార్యాలయ కమాండర్ వెల్లడించారు. ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాలను కూల్చే సత్తా తమ వద్ద ఉందని, ఆధునిక స్వదేశీ పద్ధతుల్లో ఆయుధాలను నిర్మించినట్లు చెప్పారు.

## గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- మంత్రి వివేక్‌వెంకటస్వామి**



గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేసి, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం చెన్నూరులోని గోదావరి నది తీరంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పుష్కరఘాట్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరినది పరివాహకంలో అనువైన ప్రాంతాల్లో గోదావరి నది పరిధిలోని రహదారుల విస్తరణ, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదుల ఏర్పాటు శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజారవాణ వ్యవస్థ, పుష్కరఘాట్‌ల వద్ద లైటింగ్, తాగునీరు ఏర్పాట్లు చేయాలన్నారు. పట్టణంలోని మహంకాళి కాలనీ నుంచి పుష్కరఘాట్ వరకు నూతన విద్యుతలైన ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 2027 ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెన్నూరు పట్టణంలో శ్మశాన వాటిక ఏర్పాటుకు కోటి రూపాయలు కేటాయించి చర్యలు చేపడతామని తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ చెన్నూరు గోదావరి తీరంలో పుష్కర స్నానాలకు రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, పార్కింగ్, వాహనాల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## అమరావతి అభివృద్ధికి ముందుకు రావాలి

**మాట్లాడుతున్న బగ్గు రమణమూర్తి :**



అమరావతి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకురావాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా పేర్కొంటూ పార్లమెంట్‌లో కేంద్రప్రభుత్వం బిల్లును ఆమోదించడంతో హర్షం వ్యక్తంచేశారు. శనివారం నరసన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం కేవలం పరిపాలనా కేంద్రం ఏర్పాటుకే పరిమితం కాకుండా, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుందన్నారు. ఆధునిక సదుపాయాలతో కూడిన రాజధాని నిర్మాణం వల్ల దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం కలుగుందన్నారు. మునిసిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. అలాగే మునిసిపల్ కార్యాలయంలో వర్మికంపోస్టు కిట్లు,తడిచెత్త-పొడిచెత్త, హానికరమైన చెత్తను వేరుచేసేందుకు డస్ట్‌బిన్లు పంపిణీ చేశారు. అమరావతిని రాష్ట్ర ఏకైక, శాశ్వత రాజధానిగా స్థిరపరుస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లు అమోదం పొందడంపై సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవ వల్లనే అమరావతికి నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు, భద్రత లభించాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, బైరి భాస్కరరావు, ఎంవీ నాయుడు, వెలమల రాజేంద్రనాయుడు, కత్తిరి వెంకటరమణ పాల్గొన్నారు.

## బ్లూ బ్యూటీ.. ఆర్టెమిస్‌కు చిక్కిన అందమైన భూమి



ఫ్లోరిడా: బ్లూ రంగులో మెరుస్తున్న భూమికి చెందిన అద్భుతమైన ఫోటోలను నాసా రిలీజ్ చేసింది. ఆర్టెమిస్-2 లో ప్రయాణిస్తున్న ఆస్ట్రోనాట్స్ ఆ పిక్స్‌ను తీశారు. చంద్రుడిని చుట్టి వచ్చేందుకు ఆర్టెమిస్2 వెళ్తున్న విషయం తెలిసిందే. అయితే మిషన్ కమాండర్ రీడ్ వైజ్‌మ్యాన్ అద్భుతమైన భోగోళ పిక్స్‌ను తీశారు. జాబిలి దిశగా వెళ్తూ వెళ్తూ.. అందమైన భూమిని కూడా షూట్ చేసినట్లు ఆస్ట్రోనాట్స్ తెలిపారు. తొలి ఇమేజ్‌కు హల్లో, వరల్డ్ అని పేరు పెట్టారు. అట్లాంటిక్ సముద్రంలో నీలి రంగులో కనిపిస్తున్న దృశ్యం ఆకట్టుకుంటోంది.

## పురుగుల మందు తాగిన యువకుడు మృతి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 4 :**



బండి ఆత్మకూరుకు చెందిన మారాసు బాలయ్య (36) అనే యువకుడు శనివారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. ఈ మేరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి బండి ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందింది. ఈనెల రెండవ తేదీన బండి ఆత్మకూరులోని ఆశ్రమంలో బాలయ్య పురుగుల మందు తాగాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతనిని బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సలు నిర్వహించిన అనంతరం అతనిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి అక్కడ విషమించడంతో అదే రోజు సాయంత్రం నంద్యాల నుండి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం బాలయ్య మృతి చెందాడు. గత కొద్ది కాలం నుండి బాలయ్య అనారోగ్యానికి గురి అయ్యాడు. అనారోగ్యం బారి నుండి కోలుకోలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు నెలల క్రితమే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. బాలయ్యకు ఇరువురు కుమారులు ఉన్నారు. బాలయ్య మృతిని ఈ ప్రాంతవాసులు విని ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.?

## లైన్‌మెన్ ‘లంచం’ డిమాండ్: మీటర్ వచ్చినా కరెంట్ ఇవ్వరా

**కేవీఎస్ కాలనీలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై బాధితుడి ఆవేదన**

**పల్లె వెలుగు -డోన్**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్నా, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కిందిస్థాయి సిబ్బంది తీరు మారడం లేదనడానికి డోన్ పట్టణంలోని కేవీఎస్ కాలనీలో చోటుచేసుకున్న సంఘటనే నిదర్శనం. లంచం ఇవ్వనిదే మీటర్ బిగించేది లేదంటూ ఓ లైన్‌మెన్ మొండికేయడంతో ఓ చిరు వ్యాపారి దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. కేవీఎస్ కాలనీలోని అజ్వా హోటల్ యజమాని మజీద్, తన హోటల్ కొరకు కొత్త విద్యుత్ మీటర్ కోసం గత నెల 6వ తేదీన మీ–సేవ కేంద్రంలో చలానా చెల్లించి, విద్యుత్ శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించారు. దరఖాస్తు చేసుకున్న కేవలం ఐదు రోజుల్లోనే మీటర్ మంజూరై కార్యాలయానికి చేరుకుంది. కానీ,నెల రోజులు గడుస్తున్నా నేటికీ ఆ మీటర్ హోటల్‌కు చేరలేదు, బిగించనూ లేదు. సదరు ఏరియా లైన్‌మెన్ మీటర్ బిగించాలంటే 3,500 రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు బాధితుడు ఆరోపిస్తున్నారు. చట్టబద్ధంగా అన్ని ఫీజులు చెల్లించిన తర్వాత కూడా అదనంగా వేల రూపాయలు అడగడం ఏమిటని ప్రశ్నిస్తే, లైన్‌మెన్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని మజీద్ ఆవేదన వ్యక్తం చేశారు. లైన్‌మెన్ వేధింపులపై బాధితుడు విద్యుత్ శాఖ డి.ఇ, ఏ.ఇ లకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి మీటర్ బిగించాలని ఆదేశించినప్పటికీ, లైన్‌మెన్ మాత్రం తన పంథా మార్చుకోకుండా భీష్మించుకు కూర్చున్నారని తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ అవినీతికి పాల్పడుతున్న సదరు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని బాధితుడు పేర్కొన్నాడు.

## ప్యాపిలిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు





**పల్లె వెలుగు -ప్యాపిలి**

మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు ప్యాపిలి పట్టణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ తనదైన ముద్ర వేసిన సుజాతమ్మ పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పట్టణపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, టి. శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, ఖాజాపీర్, సుదర్శన్, కుమ్మరి సుధాకర్, కొంగణపల్లె మధు,నాగేంద్ర కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వారు మాట్లాడుతూ కోట్ల సుజాతమ్మ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే నాయకురాలని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకునే గొప్ప మనసున్న వ్యక్తి అని వారు ప్రశంసించారు. ఆమె నాయకత్వంలో నియోజకవర్గం ఎంతో పురోగతి సాధించిందని, భవిష్యత్తులో కూడా ఆమె ప్రజా సేవలో చురుగ్గా ఉంటూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బాట సుంకులమ్మ ఆలయానికి వెళ్లి ఆమె 66వ జన్మదిన సందర్భంగా 66 టెంకాయలను కొట్టి ఆమె ఆయుఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు, గండికోట పెద్ద రామాంజనేయులు, బర్మా శ్రీధర్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, ఎస్ కె వలి, రాజారవి,రమేష్, ప్రతాప్ రెడ్డి, డిష్ శీను, పరమేశ,బాలు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భజలాల పెంపుదలకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్





**జలధార కార్యక్రమంతో నీటి భద్రతపై దృష్టి.**

**శాస్త్రీయ మ్యాపింగ్‌తో నీటి వనరుల గుర్తింపు.**

**జిల్లా నుంచి గ్రామ స్థాయికి కమిటీల ఏర్పాటు.**

**సాగునీటి సంఘాల ద్వారా నీటి నిర్వహణ బలోపేతం.**

**వేసవి పరిస్థితుల దృష్ట్యా నీటి సంరక్షణ చర్యలు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో భూగర్భజలాల స్థాయిని పెంపొందించేందుకు క్షేత్రస్థాయి పరిశీలన, శాస్త్రీయ మ్యాపింగ్, వర్షపు నీటి నిల్వ, కృత్రిమ రీఛార్జ్ చర్యలు మరియు ప్రజల భాగస్వామ్యంతో కూడిన సమగ్ర ప్రణాళికలను అమలు చేయడం అత్యవసరమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో భూగర్భజలాల పెంపుదలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో “జలధార” కార్యక్రమం మరియు “నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత” అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్‌గా కార్యక్రమాన్ని అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హైడ్రోజియోలాజికల్ మ్యాపింగ్ ద్వారా భూగర్భ జలాశయాల స్థితిని అంచనా వేసి, సర్వే నంబర్ల వారీగా నీటి వనరులు, వాగులు, వంకలను ఖచ్చితంగా గుర్తించాలన్నారు. పనుల పురోగతిని ప్రతిరోజూ, ప్రతి వారం ఫోటోలతో సహా నివేదించాలన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని వాటర్ రిసోర్సెస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 261 సాగునీటి సంఘాలు ఉన్నాయని, వాటి ద్వారా నీటి వినియోగం, నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. డోన్ నియోజకవర్గం పూర్తిగా వర్షాధారిత ప్రాంతం కావడంతో, భూగర్భజలాల స్థాయి పెంపుకు సాంకేతికంగా అనుకూలమైన పనులు చేపట్టాలని చెప్పారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కాలువల చివరి ప్రాంతం (టెయిల్ ఎండ్) కావడంతో, ఉపాధి హామీ పథకం ద్వారా కాలువల పూడికతీత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భూగర్భజలాల పెంపుదల కోసం చెక్ డ్యామ్‌లు, చెక్ వాల్స్, పర్కోలేషన్ ట్యాంకులు, ఫార్మ్ పాండ్స్, డగౌట్ పాండ్స్, కాంటూర్ ట్రెంచెస్, రాక్ ఫిల్ డ్యామ్స్ వంటి పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని తెలిపారు. ఈ పనులకు నాబార్డ్, ఏపిడబ్ల్యూడీ వంటి సంస్థల ద్వారా ఆర్థిక సహకారం పొందే అవకాశముందని పేర్కొన్నారు. సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఎ పి డబ్ల్యు ఆర్ ఎం ఎస్ యాప్ ద్వారా గ్రామ నీటి భద్రతా ప్రణాళికలు, బడ్జెట్లు సిద్ధం చేయాలని సూచించారు. పనులన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి, ‘బిఫోర్’ మరియు ‘ఆఫ్టర్’ ఫోటోలతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వాటర్ రిసోర్సెస్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫారెస్ట్, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, మండల స్థాయిలో సాంకేతిక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండలానికి బాధ్యతాయుత అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని చెప్పారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ, పశువులకు నీరు మరియు పచ్చగడ్డి లభ్యత, నీటి కుంటల అభివృద్ధి వంటి అంశాలపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 16 నుండి 20 తేదీల మధ్య పనులకు సంబంధించిన అన్ని అనుమతులను పూర్తిచేసి, అనంతరం ఏప్రిల్ 21 నుండి జూలై 9 వరకు చేపట్టిన పనులన్నీ పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, జల్ శక్తి అభియాన్, ఉపాధి హామీ పథకం వంటి పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అన్ని శాఖల సమిష్టి కృషితో భూగర్భజలాల పెంపుదల సాధ్యమవుతుందని, దీని ద్వారా రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని కలెక్టర్ తెలిపారు.

## వివాహాల కు హాజరైన మాజీ మంత్రి బుగ్గన





**పల్లెవెలుగు బేతంచెర్ల( ఏప్రిల్ 4):-**

బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామానికి చెందిన గుద్దేటి నాగేశ్వరరెడ్డి కుమార్తె లక్ష్మీ హరిత & చైతన్య వీరి వివాహం సోమయాజుల పల్లె దగ్గర ఉన్న సాయిబాబా గుడి ఫంక్షన్ హాల్ లో జరిగినది అలాగే బేతంచెర్ల మండల పరిధిలోని తవిసి కొండ గ్రామానికి చెందిన “కీ “శే “ నేగటూరు డీలర్ నాగేశ్వరరెడ్డి గారి భార్య సులోచన దేవి కుమారుడు వెంగళ్ రెడ్డి & లక్ష్మీ ప్రసన్న వీరి వివాహం బేతంచెర్ల పట్టణంలోని టీ.టీ.డీ. కళ్యాణ మండపం లో జరిగినది. ఈ వివాహాలకు హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు హాజరై నూతన దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి బుగ్గనతో పాటు నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్ చింతా నాగిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ,వైసిపి నాయకులు తవిసి కొండ పాపసాని తిరుమలేశ్వర రెడ్డి, తదితరులు వివాహానికి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## వ్యవసాయానికి పల్లెలు పట్టుకొమ్మలు:అసోసియేట్ డీన్









**మహానంది, పల్లె వెలుగు**

వ్యవసాయానికి పల్లెలు పట్టుకొమ్మలు అని ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి పేర్కొన్నారు.శనివారం మహానంది మండలం గోపవరం గ్రామంలో మహానంది వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం కార్యక్రమం నిర్వహించారు. అసోసియేట్ డీన్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ గ్రామ రైతులు, ప్రజలతో మమేకమై పలు సేవా కార్యక్రమలు దశలవారీగా వారం రోజులు పాటు జరుగుతాయని వివరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వారు 104 ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయభాస్కర్, ఉమామహేశ్వరి, వై.మాధవి, సి.శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్, గ్రామ పెద్దలు సుదర్శనం, పంచాయతీ సెక్రటరీ సుహాసిని, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడును వెంటనే తొలగించాలి -వైసీపీ నేతల డిమాండ్








**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు వ్యవహారశైలిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తూ, అశ్లీల అసభ్యకర వ్యవహారాలకు పాల్పడుతున్న బి.ఆర్ నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ నంద్యాల పట్టణంలోని నడిగడ్డ ప్రాంతంలో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వైసీపీ నేతలు నిరసన చేపట్టారు. శ్రీవారి పవిత్రతను కాపాడాల్సిన పదవిలో ఉండి, బూతురోత కార్యక్రమాలకు పాల్పడటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ ఇసాక్ బాష విమర్శించారు. పవిత్ర పదవికి కళంకం తెచ్చిన బి.ఆర్ నాయుడు వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన బి.ఆర్ నాయుడును వెనకేసుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరును నేతలు తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు వైఖరిపై ధ్వజంమెత్తారు. బి.ఆర్ నాయుడు అకృత్యాలను ప్రశ్నిస్తున్న వారిపై కక్షపూరితంగా దాడులు చేస్తూ, కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. "తప్పు చేసిన వారు చైర్మన్ పదవిలో ఊరేగుతుంటే.. నిజాలు మాట్లాడే వారు జైల్లో ఉండటం ప్రజాస్వామ్యమా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు."కామంధుడిని కాపాడుతున్న చంద్రబాబు వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, టీటీడీ చైర్మన్ పదవికే బి.ఆర్ నాయుడు కళంకం తెచ్చారని, వెంటనే ఆయనను తొలగించి తిరుమల పవిత్రతను కాపాడాలని." వైసీపీ నేతల డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం సెక్రెటరీ శశికళ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి నంద్యాల వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దల్ మిల్ అమీర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా, రత్నబాబు చౌదరి,వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా వైసిపి అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్, నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, వైసీపీ జిల్లా కార్యదర్శులు దేవ నగర్ బాషా, శివనాగిరెడ్డి, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ కౌన్సిలర్స్ దండే బోజ్జయ్య, పడకండ్ల సుబ్రమణ్యం,పున్న శేషయ్య, లక్ష్మీనారాయణ,శాదిక్ బాషా, చింపింగ్, ఆరిఫ్ నాయక్, బాసిద్, చంద్రశేఖర్ రెడ్డి, మేష చంద్రశేఖర్, కలాం భాష, మునయ్య, నంద్యాల అసెంబ్లీ దూదేకుల సంఘం అధ్యక్షురాలు హుస్సేనమ్మ, వైసిపి నాయకులు దండే సుధాకర్, కిరణ్ కుమార్, గన్ని కరీం, అశోక్ రెడ్డి, నిరవాటి రవి నాగరాజు, శంకర్ నాయక్, మధు గౌడ్ మరియు వైసీపీ నాయకులు ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బి.ఆర్ నాయుడు తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని, భక్తుల మనోభావాలను దెబ్బతీసే వారిని ప్రజలే బుద్ధి చెబుతారని వైసీపీ నేతలు హెచ్చరించారు.

## తిరుమల పవిత్రతను కాపాడండి: టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు తొలగింపుకు వైఎస్ఆర్ సీపీ డిమాండ్



**తిరుమల పల్లె వెలుగు -ప్యాపిలి**



తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడును తక్షణమే పదవి నుంచి తొలగించాలని మెట్టు వెంకటేశ్వర రెడ్డి,కృష్ణరెడ్డి,రామచంద్ర రెడ్డి, బోర మల్లిఖా ర్జునరెడ్డి,బోరెడ్డి రఘు, వి శ్రీను డిమాండ్ చేసారు.శనివారం ప్యాపిలి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిఆర్ నాయుడు తొలగించాలని నినాదాలు చేశారు.వారు మాట్లాడుతూ బి.ఆర్. నాయుడు తన అనైతిక ప్రవర్తనతో అత్యంత పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవికి కలంకం తెచ్చారని, ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన కొన్ని వివాదాస్పద వీడియోల నేపథ్యంలో, ఆయన ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని, తిరుమల పవిత్రతను కాపాడాలంటే బి.ఆర్. నాయుడును తక్షణమే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయనపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలని, అంతవరకు ఆయన్ను బాధ్యతల నుంచి తప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి,ఎర్రి స్వామి,కొలిమి బషీర్, పర్వతం శ్రీను, పాండు,నాగరాజు,రామూర్తి,జయరాముడు,నాయుడు,మద్దిలేటి,రంగన్న,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం: ప్రిన్సిపాల్











**మహానంది, పల్లె వెలుగు**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ఈ వేడుకలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అభియాన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 2, 4 తేదీలలో క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలను ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అనంతరం క్రీడల విభాగంలో విద్యార్థులు తమ శారీరక దృఢత్వాన్ని, క్రీడా స్ఫూర్తిని చాటగా, సాంస్కృతిక విభాగంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమం ముగింపులో పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతుల అందజేసి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్యాపిలి మండల బీజేపీ యువమోర్చా అధ్యక్షుడిగా శివ కేశవ్ నియామకం



**పల్లె వెలుగు -ప్యాపిలి**

నంద్యాల జిల్లా ప్యాపిలి మండల భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన చురుకైన యువ నాయకుడు శివ కేశవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా నాయకత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు శిలివేరి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పాకుల విజయభాస్కర్, ప్యాపిలి మండల అధ్యక్షులు కే.బి. దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కే.సి. మద్దిలేటి సంయుక్త సూచనలు, పర్యవేక్షణలో శివ కేశవ్‌ను ఈ బాధ్యతలకు ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. లక్ష్యం – పార్టీ బలోపేతం: ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శివ కేశవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాల ప్రచారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలకు చేరువ చేస్తాను. యువత భాగస్వామ్యం: మండలంలోని యువతను సంఘటితం చేసి, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తాను. పార్టీ బలోపేతం: రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. శివ కేశవ్ నియామకం పట్ల ప్యాపిలి మండల బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. యువ నాయకత్వం రాకతో మండలంలో పార్టీ మరింత పుంజుకుంటుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్ షబ్బీర్ ను సన్మానంతో ముంచెత్తిన గ్రామస్తులు







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 4 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ షబ్బీర్ పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా గ్రామస్తులు నాయకులు సన్మానంతో ముంచేశారు. శనివారం సాయంత్రం సచివాలయ ప్రాంతంలో జరిగిన ఒక సమావేశంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కులమతాలకు అతీతంగా గ్రామస్తులు రైతులు అధికార యంత్రాంగం షబ్బీర్ను ఘనంగా సన్మానించారు. సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు షబ్బీర్ ను ఘనంగా సత్కరించారు. తన ఐదేళ్ల పదవీకాలంలో పనిచేసిన వాటర్ వరకు సిబ్బందిని హరిత రాయ బారులను, అంగన్వాడీ కార్యకర్తలను కూడా పూలమాలతో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీశైలం నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ షబ్బీర్ తన ఐదేళ్ల పదవి కాలంలో పార్టీలకతీతంగా గ్రామంలో ఎనలేని అభివృద్ధి చేశారని కీర్తించారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా పార్నపల్లి గ్రామ అభివృద్ధి విషయంలో కృషి చేశారని, గ్రామంలో ప్రతిరోజు పారిశుద్ధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మాన కర్త అయిన సర్పంచ్ షబ్బీర్ మాట్లాడుతూ పార్లపల్లి గ్రామ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దివంగత నేత కడిపి రెడ్డి ప్రతాపరెడ్డి సహాయ సహకారంతో తనకు గ్రామ సర్పంచ్ పదవి వరించిందని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో గ్రామంలో 10 బోర్లు వేయించడం జరిగిందని శిల్పానగర్ ఆంజనేయ స్వామి ప్రాంతాలలో రోడ్లు వేయించడం జరిగిందని అంగన్వాడి భవనంతో పాటు సచివాలయ నిర్మాణం కూడా తన హయాంలోనే నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అందరి నాయకుల సహకారం అధికారుల ప్రోత్సాహంతోనే గ్రామంలో అభివృద్ధి పనులను చేయడం జరిగిందని అన్నారు. పార్నపల్లి గ్రామానికి ఉత్తమ పంచాయతీ అవార్డు ఎప్పుడో రావాల్సి ఉందని, ఈ విషయంపై ఎవరు సహకరించలేదన్నారు. సన్మాన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకట్రాముడు,ఇర్ఫాన్, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బేతంచెర్ల మండలంలో సర్పంచులందరికీ ఘనంగా సన్మానం




**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఏప్రిల్ 4 ):--**

బేతంచెర్ల మండలంలోని అందరి సర్పంచుల పదవీకాలం 02/04/2026 వ తేదీన ముగిసినది కావున , వారి యొక్క పదవీ కాలాన్ని సర్పంచులందరు దిగ్విజయంగా పూర్తిచేసినందుకు, గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేసినందుకు గాను, సర్పంచులందరికి శనివారం నాడు మండల ప్రజా పరిషత్తు కార్యాలయము బేతంచర్ల నందు సర్పంచుల అందరికీ సన్మానం చేయడం జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్తు, బేతంచర్ల వారు మరియు మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి, మరియు డిప్యూటీ ఎంపీడీవో, ఇూశీ,పంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగినది.

# మహానంది మండలంలో స్పెషల్ ఆఫీసర్ల నియామకం




**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలానికి స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని గోపవరం, మహానంది గ్రామాలకు తహశీల్దార్ రమాదేవి,అల్లినగరం, తిమ్మాపురం గ్రామాలకు ఎంపీడీవో మహబూబ్ దౌలా నియమితులయ్యారు. అదేవిధంగా అబ్బీపురం,బుక్కాపురం గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో సంజీవకుమార్, బొల్లవరం,మసీదుపురం గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, నందిపల్లె,సీతారామపురం గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, గాజులపల్లి గ్రామానికి పశు వైద్యులు శివనంద్,ఆర్ఎస్ గాజులపల్లి, తమ్మడపల్లె-డిప్యూటీ ఎంపీడీవో భార్గవిలత లు నియమితులయ్యారు. మండలంలోని సర్పంచుల కాల పరిమితి ముగియడంతో ప్రస్తుతం నియమితులైన అధికారులు గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్గా విధులు నిర్వహించనున్నారు.

# బాలికలకు చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఆవసరం

**అలరించిన చిన్నారి నాట్యం**





**దొర్నిపాడు ఏప్రిల్ 4 పల్లె వెలుగు న్యూస్**

బాలికలకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని మండల విద్యాధికారిరామచంద్రయ్య అన్నారు, శనివారం దొర్నిపాడు మండలంలోని అమ్మిరెడ్డి నగర్ గ్రామంలో గల కేజీబీవీ బాలికల పాఠశాలలోక్రీడలు, కల్చరల్ వారోత్సవాలను ఎస్ఓ జయమని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి అందులోగెలిపొందిన బాలికలకు బహుమతులను అందజేశారు. అలాగే బాలికల సాంస్కృతిక కార్యక్రమాల నుపాఠశాల సిబ్బంది విద్యార్థులుఅలరించాయి. ఈకార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎం చెన్నకేశ్వరి, ఎస్ఓ జయమణి, మహిళా పోలీస్ ఉపాధ్యాయులు విద్యార్థినులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్ 2026-27 అవగాహన సదస్సులో పాల్గొన్న ఏపీ సీడ్స్ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి






**పల్లె వెలుగు -డోన్**

నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన బడ్జెట్ 2026-2027 అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖుల భాగస్వామ్యం ఈ సదస్సులో మంత్రులతో పాటు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, ఏపీ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్య సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం క్షేత్రస్థాయిలో బడ్జెట్ లక్ష్యాలను వివరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో విత్తన అభివృద్ధి మరియు రైతు సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపుల ప్రాముఖ్యతను ఆయన ప్రస్తావించారు. "ప్రభుత్వ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి. 2026-27 బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ కేటాయింపులు, అమలు తీరు జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





**పల్లె వెలుగు -డోన్**

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి పనులను ప్రతి ఇంటికీ చేరవేయడమే తన లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని 32వ వార్డు శ్రీనివాస నగర్ పరిధిలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రచ్చబండ, కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శ్రీనివాస నగర్ వాసులు ఎమ్మెల్యే కు ఘనస్వాగతం పలికారు. కాలనీలోని వీధి వీధినా పర్యటించిన ఎమ్మెల్యే, ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించారు. ప్రధానంగా తాగునీటి సరఫరా, అంతర్గత రోడ్ల నిర్మాణం, పెన్షన్లు, విద్యుత్ ఆరోగ్య సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి భరోసా ప్రజల విన్నపాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోట్లకాలనీలో ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న రోడ్డు కరెంట్ డీపీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీనివల్ల దాదాపు 600 కుటుంబాలకు ఊరట లభించనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..శ్రీనివాస నగర్ కాలనీ ప్రజల అవసరాలు నాకు తెలుసని ఇక్కడి రోడ్డు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. చిన్నపాటి పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. ప్రజాప్రతినిధులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తాం."కాలనీ వాసుల హర్షం ఏళ్ల తరబడి వేధిస్తున్న రోడ్డు మరియు విద్యుత్ సమస్యలను పరిష్కరించినందుకు శ్రీనివాస నగర్ వాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలను ఓపికగా విని, అక్కడికక్కడే అధికారులకు దిశానిర్దేశం చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, అర్జున్ రెడ్డి, ఓబులాపురం శేసిరెడ్డి,రాఘవేంద్ర గౌడ్, శేషపణి గౌడ్, లక్ష్మీనారాయణ యాదవ్ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# అమరావతికి పార్లమెంట్ పచ్చజెండా

**రాజధాని పునర్నిర్మాణానికి చట్టబద్ధమైన గ్యారెంటీ.. ఇది ఆంధ్రుల గెలుపు: ఎమ్మెల్యే కోట్ల**





**పల్లె వెలుగు - డోన్**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి ఎదురులేకుండా పోయింది. విభజన చట్ట సవరణ బిల్లు పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి తన ఆనందాన్ని కార్యకర్తలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, అమరావతిపై ఉన్న అనిశ్చితికి పార్లమెంట్ సాక్షిగా తెరపడిందని హర్షం వ్యక్తం చేశారు. "అమరావతి కేవలం ఇటుకలు, సిమెంట్ కట్టడం కాదు.. అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఎన్నో పోరాటాలు, త్యాగాల తర్వాత నేడు అమరావతికి చట్టబద్ధత లభించడం ప్రతి ఒక్క ఆంధ్రుడి విజయం" అని ఆయన కొనియాడారు. చట్టబద్ధమైన గుర్తింపు రావడంతో అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయి. రాజధాని నిర్మాణం ఊపందుకోవడంతో వేలాదిమంది యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. రాజధాని అభివృద్ధితో పాటు డోన్ వంటి ప్రాంతాలకు కూడా రవాణా, పారిశ్రామిక రంగాలు విస్తరిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఐక్యతే మన బలం. పార్లమెంట్‌లో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలపడం మన ఐక్యతకు నిదర్శనమని కోట్ల పేర్కొన్నారు. విభజన చట్టంలోని లోపాలను సవరించి అమరావతికి భద్రత కల్పించడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, ఓబులాపురం శేసిరెడ్డి, శేష్పణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు











**బడ్జెట్ అవుట్‌రీచ్ 2026-27 కార్యక్రమం విజయవంతం.**

**బడ్జెట్‌పై ప్రజల్లో అవగాహన పెంపే లక్ష్యం.**

**టెక్నాలజీతో బడ్జెట్ ప్రక్రియ సరళీకరణ.**

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు కృషి.**

**ఆదాయ వనరుల పెంపుపై ప్రభుత్వ దృష్టి.**

**జిల్లాల స్థాయికి బడ్జెట్ సంస్కరణలు.**

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.**


**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రాయలసీమ జిల్లాల్లో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి కోసం సుమారు రు. 40 వేల కోట్లను ఖర్చు చేయనున్నట్లు, ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో శృంఖలాబద్ధమైన అభివృద్ధికి దారితీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన బడ్జెట్ అవుట్‌రీచ్ 202627 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని, దానికి సుమారు రు.40 వేల కోట్లను ఖర్చు చేయనున్నామని తెలిపారు. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో శృంఖలాబద్ధమైన అభివృద్ధికి దారితీసే ఎకనామిక్ చైన్ రియాక్షన్‌గా మారుతుందని ఆయన పేర్కొన్నారు. బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం "బడ్జెట్ అవుట్‌రీచ్ 202627" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బడ్జెట్ రూపకల్పన అనేది అన్ని శాఖల సమన్వయంతో జరిగే ప్రక్రియ అని పేర్కొంటూ, ప్రతిపాదనల దశలోనే స్పష్టమైన ప్రణాళికలను సమర్పించడం అత్యంత ముఖ్యమని సూచించారు. గతంలో బడ్జెట్ ప్రక్రియ క్లిష్టంగా ఉండేదని, ప్రస్తుతం సాంకేతికత సహాయంతో సరళీకరణ జరిగి, తక్కువ సమయంలోనే వివరాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. "బడ్జెట్ ఇన్ బ్రీఫ్", "గైడ్ టు బడ్జెట్" వంటి పుస్తకాల ద్వారా ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక సవాళ్లు ఎదురైనా, ఆర్థిక క్రమశిక్షణ, ఆదాయ వనరుల పెంపు ద్వారా పరిస్థితి మెరుగుపడుతోందన్నారు. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్ వంటి శాఖల ద్వారా ఆదాయం పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సేవారంగ అభివృద్ధి, ప్రైవేట్ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా మల్టిప్లయర్ ఎఫెక్ట్ సృష్టించి రాష్ట్ర ఆర్థిక వృద్ధిని 11% నుంచి 15% వరకు పెంచడం లక్ష్యమని వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా బడ్జెట్ సంస్కరణలు అమలు చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని అధికారులకు సూచించారు. బడ్జెట్‌లో పారదర్శకత పెంపు ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరును సమీక్షించే స్థాయి ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరం – ఖర్చుల్లో అధిక భాగం జీతభత్యాలకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని... రాష్ట్ర రాబడిలో దాదాపు 99 శాతం వరకు జీతభత్యాలు, పెన్షన్లకే ఖర్చవుతున్న పరిస్థితి నెలకొందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి నెల వరకు ఈ వ్యయం సుమారు 88 శాతంగా ఉండగా, మార్చి నెల లెక్కలు కలిపితే అది 99 శాతానికి చేరినట్లు తెలిపారు. గతంలో 2019–20 మరియు 2020–21 ఆర్థిక సంవత్సరాల్లో ఈ వ్యయం వరుసగా 100 శాతం, 110 శాతానికి పెరిగినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు 21 శాతంగా ఉన్న హెచ్ఆర్ ఖర్చులు ఇప్పుడు భారీగా పెరిగిపోవడం ఆర్థిక వ్యవస్థపై భారంగా మారిందన్నారు. జీతాలు, పెన్షన్లతో పాటు ఆసుపత్రులు, పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం వంటి కీలక రంగాలకు నిధులు కేటాయించాల్సిన పరిస్థితి ఉండటంతో ప్రభుత్వం తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోందన్నారు. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్ర పరిస్థితి మరింత దిగువన ఉండగా, పొరుగు తెలంగాణ రాష్ట్రంలో ఈ వ్యయం కేవలం 47 శాతంగా ఉందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన సుమారు రూ.30 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో భాగంగా గత మార్చి 31న రూ.6,000 కోట్లు, ఈ ఏడాది మార్చిలో రూ.7,000 కోట్లు విడుదల చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పెన్షన్లకు తొలి ప్రాధాన్యం – జీతాల కంటే ముందుగా చెల్లింపు యోచన ప్రభుత్వ ప్రాధాన్యతల్లో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లకు మొదటి స్థానం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇకపై ముందుగా పెన్షన్లు చెల్లించి, ఆ తర్వాతే జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీల్లో సంస్కరణలు – నిర్ణయాల్లో వేగం మున్సిపల్ పాలనలో కీలక సంస్కరణలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో మున్సిపాలిటీ నిధుల విడుదల ఆర్థిక శాఖ ద్వారా జరిగేదని, దీనివల్ల ఆలస్యం చోటుచేసుకునేదని తెలిపారు. ప్రస్తుతం ఆ బాధ్యతలను నేరుగా మున్సిపల్ శాఖకు అప్పగించి, కమిషనర్లు మరియు చైర్మన్లకు పూర్తి అధికారాలు కల్పించినట్లు వెల్లడించారు. ఈ సంస్కరణను గత ఏడాది ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు. డీఎంఎఫ్ నిధుల వినియోగం – జిల్లాలకు స్వయం నిర్ణయాధికారం జిల్లా కలెక్టర్ల వద్ద ఉండే డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ( డి ఎం ఎఫ్) నిధులు గత ఐదేళ్లలో పూర్తిగా వినియోగించబడటంతో ప్రస్తుతం బ్యాలెన్స్ సున్నాగా మారినట్లు తెలిపారు. ఇకపై ఈ నిధులను జిల్లాల్లోనే ఉంచి, కలెక్టర్లకు గ్రీన్ ఛానల్ ద్వారా స్వతంత్రంగా వినియోగించే అధికారం ఇవ్వాలని నిర్ణయించారు. కేంద్ర పథకాల వినియోగంలో రాష్ట్ర కృషి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 93 పథకాలలో రాష్ట్రం చురుకుగా భాగస్వామ్యం అవుతూ, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 14 పథకాలను అమలు చేస్తోంది. గతంలో నిలిచిపోయిన సుమారు 85 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, వాటి కోసం రూ.18,000 కోట్లను వినియోగించినట్లు తెలిపారు. కేంద్ర నిధులను సమర్థవంతంగా పొందేందుకు అన్ని శాఖలతో సమన్వయం కొనసాగుతోందని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి – భారీ ప్రణాళికలు రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు నీటిపారుదల రంగానికి అధిక నిధులు కేటాయించగా, సుమారు 10,000 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.3,000 కోట్లను కేటాయించారు. పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పి పి పి) మోడల్ ద్వారా సేవలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బడ్జెట్ వివరాలు – ఆదాయం, వ్యయం సమతుల్యం కష్టసాధ్యం రాష్ట్ర ఆదాయం సుమారు రూ.2,34,000 కోట్లు కాగా, అప్పులతో కలిపి మొత్తం బడ్జెట్ రూ.3,32,000 కోట్లుగా ఉంది. రోజువారీ ఖర్చులకు సంబంధించిన రెవెన్యూ వ్యయం సుమారు రూ.2,56,000 కోట్లు కాగా, దీర్ఘకాల ప్రయోజనాల కోసం క్యాపిటల్ వ్యయం పెంపుపై దృష్టి సారించారు. ఈ ఏడాది రూ.50,000 కోట్ల మూలధన వ్యయం చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పాత బకాయిల క్లియరెన్స్ – కీలక చర్యలు గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న రూ.24,819 కోట్ల బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసినట్లు వెల్లడించారు. అదనంగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు కనీసం రూ.2,000 కోట్ల మేర కొత్త వనరులు సృష్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు – భారీ కేటాయింపులు. రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలకు భారీగా నిధులు కేటాయించింది. 'ఎన్టీఆర్ భరోసా'కు రూ.33,000 కోట్లు, 'దీపం' పథకానికి రూ.2,000 కోట్లు, 'తల్లికి వందనం'కు సుమారు రూ.10,000 కోట్లు, 'అన్నదాత సుఖీభవ'కు రూ.6,600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పాలనా సంస్కరణలు పారదర్శకతకు ప్రాధాన్యం. నిధుల కేటాయింపులో ఆలస్యాన్ని తగ్గించేందుకు ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలకు నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయడంతో కలెక్టర్లకు స్పష్టత పెరుగుతుందని అన్నారు. పారదర్శకతను పెంచుతూ బలమైన వ్యవస్థలను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

# మా భూములు కాపాడండి -యూఎల్‌సీ

**కేపీహెచ్‌బీ కాలనీ: ఏప్రిల్ 4 ( పల్లె వెలుగు)**

మా భూములు కాపాడండి గోపాల్‌నగర్‌లోని యూఎల్‌సీ భూముల్లో వెలసిన ప్లాట్లను మూకుమ్మడిగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారు. కాలనీ అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న ఓ వ్యక్తి తన వర్గానికి ఆ భూములను కట్టబెట్టేందుకు పావులు కదుపుతున్నాడు. గోపాల్‌నగర్‌లోని యూఎల్‌సీ భూముల్లో వెలసిన ప్లాట్లను మూకుమ్మడిగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారు. కాలనీ అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న ఓ వ్యక్తి తన వర్గానికి ఆ భూములను కట్టబెట్టేందుకు పావులు కదుపుతున్నాడు. వివాదాస్పద ప్లాట్లుగా ముద్రవేసిన యూఎల్‌సీ భూముల పరిధిలోకి వచ్చే ప్లాట్లను కేవలం లక్ష రూపాయల అడ్వాన్స్ పేమెంట్‌తో సుమారు ఐదు కోట్ల విలువైన ప్లాట్లను అగ్రిమెంట్ల రూపంలో కట్టబెట్టే కుట్రను వేగవంతంగా అమలు చేస్తున్నారు. ఆదివారం ప్లాట్స్ ఓనర్స్‌తో కాలనీ అసోసియేషన్ నేతలు సమావేశం ఏర్పాటు చేయడానికి నిర్ణయించడంతో.. కొందరు బాధిత ప్లాట్ల ఓనర్స్ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును సంప్రదించారు. గోపాల్‌నగర్‌లో 130 ప్లాట్లు యూఎల్‌సీ భూముల పరిధిలో ఉన్నాయి. ఈ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని రెవెన్యూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. కాగా, కాలనీ అసోసియేషన్ పేరుతో కొందరు కోర్టును ఆశ్రయించారు. ప్లాట్ల యజమానుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన అసోసియేషన్ నేతలు



న్యాయ పోరాటం పేరుతో వాటిని కరగదీశారు. చివరకు కోర్టు తీర్పు ప్లాట్స్ ఓనర్స్‌కు అనుకులంగా రాగా.. ప్రభుత్వం అట్టి హైకోర్టు తీర్పుపై అప్పీలుకు వెల్లింది. ఈ అవకాశాన్ని అదునుగా తీసుకున్న అసోసియేషన్ నేతలు.. ప్లాట్ల యజమానులకు పూర్తి ఫలితం దక్కకుండా తన వర్గం వారికే ఫలితం దక్కేలా పావులు కదుపుతున్నారు.

# ఘనంగా మారుతి నాయుడు పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన నెట్టేకల్ టీడీపీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్**

**ఆదోని (పల్లె వెలుగు):**



తెలుగు యువత నాయకులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ముద్దుల అల్లుడు మారుతి నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మారుతి నాయుడు పుట్టినరోజు సందర్భంగా నెట్టకల్ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మారుతి నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహేష్ యాదవ్ తో పాటు వీరారెడ్డి యాదవ్, శేఖర్ యాదవ్ అమ్రేష్ గౌడ్, బోయ రోషప్ప లు మారుతీ నాయుడును ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అభయాస్తంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు మారుతి నాయుడు అని ఆయన తెలిపారు. అందరికీ ఆదర్శం మారుతి నాయుడు అని, సేవలో ఆయన చేసే సహాయం చాలా గొప్పదని, అన్ని ఉన్నా కొందరిలోనే ఇలాంటి సహాయ గుణం ఉంటుందని తెలిపారు. రాబోయే కాలానికి కాబోయే అసలైన లీడర్ మారుతి నాయుడు అని ఆయన ప్రశంసించారు. మారుతి నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నారు.

# దొర్నిపాడుమండలపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**దొర్నిపాడు ఏప్రిల్ 4 పలివెలుగు న్యూస్**




దొర్నిపాడు మండలంలోని 11 పంచాయతీలకు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో ప్రభుత్వముప్రత్యేక పాలలను కొనసాగించేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా చాకరాజువేముల, అర్జునాపురం, బుర్రారెడ్డిపల్లె గ్రామాలకు ఎంపీడీఓ సావిత్రి, రామచంద్రాపురం, అమ్మిరెడ్డినగరం, దొర్నిపాడుకు డీప్యూటీ ఎంపీడీఓ శివప్రసాద్, గుండుపాపల, కొండాపురం పంచాయతీలకు తహసీల్దార్ సుభద్ర, క్రిష్టిపాడు, డబ్ల్యూ కొత్తపల్లె, డబ్ల్యూ గోవిందిన్నె గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీఓ చంద్రమౌళిలను నియమించినట్లు ఆమె తెలిపారు.

# రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వా లక్ష్యం:రవీంద్రారెడ్డి

**కాశినయన, ఏప్రిల్ 4 ( పల్లె వెలుగు)**





కాశినాయన మండలం గంగనపల్లి గ్రామంలో శనివారం పట్టా దార్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పాల్గొని రెవెన్యూ అధికారులతో కలిసి 99 మంది లబ్ధిదారులకు రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాసుపుస్తకాలపై ఉన్న రాజకీయ నాయకుల చిత్రాలు తొలగించి ప్రస్తుతం అధికారిక రాజముద్ర కలిగిన పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, లక్కిరెడ్డి రామ లక్ష్మమ్మ,అల్ల ప్రకాష్,పిరావాలి, వెంకటరామిరెడ్డి, జయమ్మ, పెద్ద కొండారెడ్డి, పోలిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టేకురుపేట పంచాయతీ అభివృద్ధిలో దూసుకెళ్లింది సర్పంచ్ రమణారెడ్డి నాయకత్వానికి ప్రశంసలు





**పోరుమామిళ్ల ఏప్రిల్ 4 (పల్లె వెలుగు)**

వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయతీఁ గత ఐదేళ్లలో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిన గ్రామంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి పదవి విరమణ సందర్భంగా గ్రామంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. 2021 నుంచి 2026 వరకు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన రమణారెడ్డి నాయకత్వంలో టేకురుపేటలో అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి. ప్రభుత్వ సేవలకు మౌలిక వసతులు. సచివాలయం, రైతు భరోసా కేంద్రానికి స్థలం కేటాయించడం, నీటి వసతులు కల్పించడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశారు. విద్యా రంగం అభివృద్ధి. విద్యారంగంలో జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు కాంపౌండ్ నిర్మాణం, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశారు. ఆరోగ్య సేవలు. ఆరోగ్యరంగంలో ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి, కాంపౌండ్, మీటింగ్ హాల్, నీటి సదుపాయాలు కల్పించారు. ఆర్థిక అభివృద్ధి గ్రామ ఆర్థికాభివృద్ధికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి స్థానిక వ్యాపారులకు అవకాశాలు కల్పించారు. శుద్ధి నీటి సదుపాయాలు హరిజనవాడలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, టేకురుపేట, టేకూరు, బాలిరెడ్డి పల్లె, సూసిదిపల్లెలకు శుద్ధి నీటి సదుపాయాలు అందించారు. రోడ్ల అభివృద్ధి రోడ్ల అభివృద్ధిలో భాగంగా సుమారు కోటి రూపాయలతో రెండు కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించారు. స్మశానాల అభివృద్ధి. స్మశానాలకు వెళ్లే మార్గాలను సౌకర్యవంతంగా చేసి, కర్మకాండల కోసం ప్రత్యేక గదులు నిర్మించారు. సాంస్కృతిక చిహ్నాలు, సామాజిక వేదికలు. గ్రామ సాంస్కృతిక అభివృద్ధికి టేకురుపేట సెంటర్‌లో గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు, నాలుగు రచ్చబండలు నిర్మించారు. జగనన్న కాలనీ అభివృద్ధి జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాల కేటాయింపు, నీటి సదుపాయాలు కల్పించి మౌలిక వసతులను బలోపేతం చేశారు. మొత్తంగా టేకురుపేట, టేకూరు, బాలిరెడ్డి పల్లె, సూసిదిపల్లెలలో కలిపి సుమారు మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం విశేషం. పదవి విరమణ సందర్భంగా సర్పంచ్ రమణారెడ్డిని వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది సన్మానించారు. ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయన గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేసి ఆదర్శ సర్పంచ్‌గా నిలిచారని ప్రశంసించారు. ఇతర నాయకులు, గ్రామ ప్రజలు కూడా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, వైస్ సర్పంచ్ బాలిరెడ్డి, ముత్యాల చినరాయుడు, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఘనంగా క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు



**రుద్రవరం . పల్లె వెలుగు**



రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన 'స్పోర్ట్స్ & కల్చరల్ వీక్' వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల శారీరక దృఢత్వం, జట్టు భావనను పెంపొందించే లక్ష్యంతో పీడీ శ్రీనివాసుల పర్యవేక్షణలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించగా, వైస్ ప్రిన్సిపాల్ రజినీ మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో తమ సాంస్కృతిక ప్రతిభను చాటారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో విజయవంతమైన ఈ వేడుకల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా సూచించారు.

# తెలుగు ప్రజలంతా గర్వించాల్సిన సమయమిది





**అమరావతి పేరు వింటేనే జగన్ విషం కక్కుతున్నారు.**

**టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటికీ సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవాలని తమ నాయకుడు సీఎం చంద్రబాబు నేర్పించారని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్ తెలిపారు. తెలుగు ప్రజలందరికీ నేడు చరిత్రాత్మకమైన రోజు అని ఆయన అన్నారు. ఆదోని నియోజకవర్గం లోని ఇందిరానగర్ నందు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిసె అది కృష్ణ మా ఆదేశాల మేరకు తెలుగు ప్రజలందరికీ నేడు చరిత్రాత్మకమైన రోజు అని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లును తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మారిందని. నేడు ఆ లోటు భర్తీ కానుందని వడ్డెమన్ గోపాల్ సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ విభజన జరిగిన తీరుకు తాము వైస్సార్ వ్యతిరేకమని. రాజధాని బిల్లు ఎందుకు టీడీపీ తెచ్చారనేది అందరూ తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటికీ సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవాలని తమ నాయకుడు సీఎం నారా చంద్రబాబునాయుడు వాజ్‌పేయి హయాంలో 3 రాష్ట్రాల విభజన జరిగిందని.. ఆ సమయంలో ఎలాంటి ఇబ్బందులూ రాలేదన్నారు. కానీ, ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఏపీకి రాజధాని లేకుండా వదిలేయడంతోనే సమస్య మొదలైందన్నారు. ఆ సమయంలో ఏపీకి రూ.16 వేల కోట్ల రెవెన్యూ లోటు ఉందని చెప్పుకొచ్చారు. 2019 నుంచి 2024 మధ్య ఏపీలో చీకటి రోజులు ఉన్నాయని వడ్డేమాన్ గోపాల్ అన్నారు.మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని.. రాజధాని కోసం ఉద్యమించిన రైతులను తీవ్రంగా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణులు అని కూడా చూడకుండా లాఠీలతో కొట్టించారని మండిపడ్డారు. ప్రజా రాజధాని అమరావతి చరిత్రలో గుర్తుంటుందన్నారు. కృష్ణానది తీరంలో అమరావతి నిర్మించాలనేది ఏపీ ప్రభుత్వ నిర్ణయమని.. ఐకానిక్, వరల్డ్ క్లాస్ రాజధానిగా నిర్మాణం జరుగుతోందని గోపాల్ పేర్కొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ పాఠశాలలు











**ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలు.**

**సెలవు దినాల్లో కూడా పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యం. డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రణపురం ఉదయ్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

కర్నూలు జిల్లా ఆదోని పట్టణం హనుమన్ నగర్ లో శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాలలో నిన్నటి రోజున పై కప్పు పెచ్చులూడి చరణ్ అరవింద్ అనే, విద్యార్థులకు గాయాలు అవ్వడం జరిగింది. ఈరోజు మధ్యాహ్నం (డీఈవో) సుధాకర్ శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో (డి.ఎస్.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ బాలు మాట్లాడుతూ సెలవు దినంలో తరగతులు ఎలా నిర్వహిస్తారని డీఈఓ సార్ అడగడం జరిగింది. నిన్నటి రోజున తరగతి గదిలో విద్యార్థులకు పైకప్పు పెచ్చులూడి ఇద్దరు విద్యార్థులకు గాయాలు అవ్వడం జరిగింది. తక్షణమే శ్రీ బాలాజీ విద్యానికేతన్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని (డి.ఎస్.ఎఫ్) విద్యార్థి సంఘంగా డిమాండ్ చేయడం జరిగింది. డీఈవో సుధాకర్ మాట్లాడుతూ తక్షణమే పాఠశాలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర -వైద్యాధికారికి ప్రేమపూర్వక వీడ్కోలు

**నాలుగేళ్ల నిరంతర సేవలు..**

**ఆప్యాయతను పంచుతూ ఉన్నత చదువుల వైపు అడుగులు.....**

**రుద్రవరం.పల్లె వెలుగు:**



ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ట్రైబల్) ప్రధాన వైద్యాధికారిగా సేవలందిస్తున్న డాక్టర్ అమర్నాథ్ రెడ్డికి స్థానిక ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు.ఆప్తమాలజీ (కంటి వైద్యం) విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆయన శనివారం తన బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు...గత నాలుగు సంవత్సరాలుగా డాక్టర్ అమర్నాథ్ రెడ్డి ఆలమూరు పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నారు. గిరిజన ప్రాంతమైన ఇక్కడ ఆయన అంకితభావంతో, కచ్చితమైన సమయపాలన పాటిస్తూ ప్రజలకు విశేష సేవలు అందించారు. వైద్యం కోసం వచ్చే రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారికి నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని నింపేవారు. ఆయన సేవాతత్పరతకు చుట్టుపక్కల పల్లె ప్రజల నుండి విశేషమైన ప్రేమాభిమానాలు లభించాయి. ఒక ప్రభుత్వ వైద్యుడిగా రోగుల పట్ల ఆయన చూపిన శ్రద్ధ అందరికీ ఆదర్శప్రాయం అని పలువురు కొనియాడారు...ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్తున్న డాక్టర్ అమర్నాథ్ రెడ్డిని శనివారం ఆసుపత్రి సిబ్బంది, ఆలమూరు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కంటి వైద్య నిపుణుడిగా ఆయన భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరింత మందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ తమ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రుద్రవరం కొండల్లో కన్నుల పండువగా శ్రీ దొర్వి చెంచు లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవం




**రుద్రవరం. పల్లె వెలుగు :**

రుద్రవరం మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ దొర్వి చెంచు లక్ష్మీనరసింహస్వామి మరియు నాగప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. పరాభవ నామ సంవత్సర చైత్ర బహుళ విదియ నాడు స్వాతి నక్షత్రయుక్త శుభ ముహూర్తాన ఆలయ సేవకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉదయం నుండే గణపతి పూజ, పుణ్యాహవచనములతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివార్లకు పంచామృతాభిషేకములు, కలశ స్థాపన నిర్వహించిన అనంతరం లోక కళ్యాణార్థం గణపతి, సుదర్శన, మహాలక్ష్మి హోమాలతో పాటు నవగ్రహ హోమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి, మహా పూర్ణాహుతి మరియు మంగళహారతులు సమర్పించారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవం సందర్భంగా రుద్రవరం మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం గ్రామస్తుల సహకారంతో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వివిధ భజన బృందాలచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. నల్లమల కొండల్లో వెలసిన నరసింహస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులతో అటవీ ప్రాంతం గోవింద నామస్మరణతో మారుమోగింది.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**విద్యాసంస్థలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి.**

**గంజాయి సాగు చేస్తే రైతు పథకాలు రద్దు.**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి.**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్, ఏప్రిల్ 04 పల్లె వెలుగు:**



మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదకద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించి, మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్‌లు, హ్యాండ్ బుక్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ముగిసిన సందర్భంలో పరిసరాల్లో ఉన్న పాన్‌షాప్ వంటి వాటిపై నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడా బహిరంగంగా మద్యం సేవించకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో తహశీల్దార్, ఎంపీడీవో, పోలీస్, మండల వ్యవసాయ అధికారి, వైద్యాధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయాల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న బార్ లు, వైన్‌షాప్‌లు, ప్రభుత్వ నిర్ధేశిత సమయపాలన పాటించేలా చూడాలన్నారు. బార్ షాపుల నిర్వహాకులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేసి ప్రతిరోజు ఎప్పుడు మూసివేస్తున్నారో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను వివరించే వీడియోలు, పోస్టర్‌లు ప్రదర్శించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్‌లను పోలీస్‌లు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. రైస్‌మిల్లులు, ఇటుక బట్టీల వద్ద కార్మిక అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టి బీసీ, మైనార్టీ, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలలో ప్రత్యేక నిఘా పెట్టి అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థుల మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, జిల్లాలోని రైతులు రహస్యంగా ఏమైనా గంజాయిని సాగు చేస్తే వారికి లభించే రైతు భరోసా, రైతుబంధు, రైతు భీమా తదితర పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల నిరోధక విభాగం జిల్లాలో పూర్తిస్థాయిలో పనిచేయాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిఅడేక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన సేకరణ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలో ఉన్న మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మహబూబాబాద్, తొర్రూరు కృష్ణవేణి, గణేష్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఎస్పీ తిరుపతిరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, డ్రగ్ ఇన్స్ పెక్టర్ ఉమారాణి, వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.**

**మహబూబాబాద్, ఏప్రిల్ 04 పల్లె వెలుగు:**



జిల్లాలోని మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర కల్పిస్తూ కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ పట్టణం ఇల్లందు రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, మార్కెటింగ్, వ్యవసాయ, సంబంధిత అధికారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. జిల్లాలో ఈ సంవత్సరం 1లక్ష 30 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు జరిగిందని, సుమారు లక్ష ఎకరాల మక్కలు కొనుగోలుకు వస్తున్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తూ వచ్చిన మొక్కజొన్నలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు చేయాలని, మద్దతు ధర రూ.2400 చెల్లించాలని, రైతుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి ఈ నామ్ విధానం ద్వారా కొనుగోలు చేయాలన్నారు. పెసర్లు, మినుములు, వేరుశనగ, తదితర పంటల వైపు రైతులకు అవగాహన కల్పించాలని, ఈ పంటల ద్వారా ప్రస్తుతం మార్కెట్లో అధిక ధరలు పలుకడంతో రైతులు లాభాలలో ఉంటారని అన్నారు. అందుకు సంబంధిత శాఖల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మార్కెట్లో అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకోవడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మార్కెట్లో అంతర్గత సౌకర్యాలను, అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సుజన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారిణి సరిత, ఏడిఏ శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ డిఎం వెంకటేశ్వర్లు, ఏఓ తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు

**రుద్రవరం . పల్లె వెలుగు:**



రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. నంద్యాల పంచాయతీ డివిజనల్ అధికారి రాంబాబు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, ప్రత్యేక అధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, ఇంచార్జ్ ఈవో వడ్డె రామకృష్ణ, కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. వారపు సంత మార్కెట్ కు సంబంధించి అన్నల దాసు చంటి రూ 9, 21000 దినసరి మార్కెట్కు సంబంధించి బైరి బ్రహ్మం రూ 4,21000 కబేల మార్కెట్ సంబంధించి ముద్దాసు కర్రెన్న రూ 10,000 పాట పాడి దక్కించుకున్నారు. మొత్తం పంచాయతీకి రూ13,52000 ఆదాయం వచ్చింది. వేలం పాటలు ప్రశాంతంగా జరగడానికి ఎస్సై జయప్ప, ఏఎస్ఐ భూపాల్ రెడ్డి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వృషభములకు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**రుద్రవరం. పల్లె వెలుగు :**

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామంలో క్రైస్తవ సంఘ పెద్దలు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే – ఈస్టర్ పండుగ శుభ సందర్భంగా ఏప్రిల్ 5 మరియు 6 తేదీల్లో భారీ ఎత్తున రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 5న ఆరు పండ్ల లోపు ఎడ్ల విభాగం పోటీలు, ఏప్రిల్ 6న రాష్ట్ర స్థాయి వృషభ రాజములకు న్యూ కేటగిరీ విభాగంలో పోటీలు జరుగుతాయని, విజేతలకు మొదటి బహుమతిగా గరిష్టంగా రూ. 60,000 వరకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ క్రీడా సంబరాల్లో భాగంగా ఏప్రిల్ 5వ తేదీ రాత్రి పట్టాభిరామ మరియు శ్రీ పావన లక్ష్మీనరసింహ కోలాటం బృందాలచే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని, పోటీలకు విచ్చేసే వారందరికీ రెండు రోజుల పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొంటూ ఆసక్తి గలవారు 9949787390, 8331848918 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

# 21 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**రుద్రవరం. పల్లె వెలుగు:**

రుద్రవరం మండలంలోని 21 గ్రామ పంచాయతీల పాలనా వ్యవహారాలను పర్యవేక్షించేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులను నియమించారు. మండలంలోని శ్రీరంగపురం, డి.కొట్టాల, కొండమాయపల్లి, ఎల్లవత్తుల, బీరవోలు గ్రామాలకు ఎంపీడీవో ఎన్. భాగ్యలక్ష్మి ని, పేరూరు, ఎర్రగుడిదిన్నె, చిన్నకంబలూరు, పెద్దకంబలూరు, ముత్తులూరు గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రెడ్డిని, మందలూరు, చందలూరు గ్రామాలకు వ్యవసాయ అధికారి జి. సుమతిని నియమించారు. అలాగే ఆర్.నాగులవరం, రుద్రవరం, టి.లింగందిన్నె గ్రామాలకు వెటర్నరీ ఏడీ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్‌ను చిలకలూరు, కోటకొండ గ్రామాలకు తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్‌ను; మరియు నరసాపురం, చిత్రేనిపల్లె, హరినగరం, ఆలమూరు గ్రామాలకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఆర్. నాగప్రసన్నను ప్రత్యేక అధికారులుగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నేటి నుండి ఈ అధికారులు ఆయా పంచాయతీల అభివృద్ధి పనులను మరియు పరిపాలనను పర్యవేక్షించనున్నారు.

## ప్రైవేటు స్కూళ్లలో ఫీజు 50వేలే -మరోసారి తన అజ్ఞానాన్ని ప్రదర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 4 పల్లె వెలుగు:**



ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు అత్యంత తక్కువగా ఉన్నట్టు సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. తల్లిదండ్రుల రక్తమాంసాలు పిండుతూ ఒక్కో విద్యార్థి నుంచి ఏటా లక్షలాది రూపాయలను ప్రైవేట్ విద్యాసంస్థలు కొల్లగొడుతున్న వైనాన్ని ఆయన మరచారు. ‘అ, ఆ, ఇ, ఈ’లు నేర్పేందుకు కూడా నెలకు రూ.10 వేల చొప్పున ఏటా రూ.లక్షకు పైగానే పిండుతున్న దారుణాలను కప్పిపుచ్చారు. ప్రైవేటు విద్యార్థుల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని తల్లిదండ్రులతోపాటు, న్యాయస్థానాలు మొత్తుకుంటున్నా వినిపించుకోని ముఖ్యమంత్రి.. ప్రైవేట్ విద్యాసంస్థల్లో నెలకు రూ.3 వేల నుంచి రూ.4 వేల లోపులోనే ఫీజులు ఉన్నాయని గొప్పగా అభివర్ణించారు. తల్లిదండ్రుల రక్తమాంసాలు పిండుతూ ఒక్కో విద్యార్థి నుంచి ఏటా లక్షలాది రూపాయలను ప్రైవేట్ విద్యాసంస్థలు కొల్లగొడుతున్న వైనాన్ని ఆయన మరచారు.

## సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి జిల్లా ఎస్పి నరసింహ



**సూర్యాపేట క్రైమ్ ఏప్రిల్ 04 పల్లె వెలుగు:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎస్పి నరసింహ శు క్రవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు, పోలీస్ స్టేషన్ పరిసరాలు పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్ లు ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న కమాండెంట్ కంట్రోల్స్ సెంటర్ ను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని, రికార్డు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని సూచించారు. ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ బాధితుల వద్ద నుండి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అందరూ జట్టుగా పనిచేసే మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ఆపరేషన్ రోప్ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అవగాహన కల్పించాలి అన్నారు. సిబ్బంది అందరూ ఒక జట్టుగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఎస్పి వెంట పట్టణ ఇన్స్ పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు ఏడుకొండలు, ఐలయ్య, మహేందర్ నాథ్, శివతేజ, సిబ్బంది ఉన్నారు.

## వరంగల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి
- అనధికార ఏజెంట్లు, భారీ నగదు స్వాధీనం
- కోట్ల లావాదేవీలపై దర్యాప్తు





**వరంగల్, ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**



వరంగల్ జిల్లా హనుమకొండలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు అక్రమాలు వెలుగులోకి రావడంతో అధికార వర్గాల్లో కలకలం రేగింది. ఈ తనిఖీల్లో కార్యాలయం లోపల 20 మంది అనధికార ఏజెంట్లు, డాక్యుమెంట్ రైటర్లు ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా లెక్కల్లో చూపని రూ.47,450 నగదును స్వాధీనం చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ కాని 70 పత్రాలు కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు, డాక్యుమెంట్ రైటర్ల మధ్య భారీ లావాదేవీలు జరిగినట్లు వాట్సాప్ చాట్ల ద్వారా బయటపడింది. గత ఏడాదిలో రూ.42.03 లక్షల వరకు ఫోన్పే ద్వారా లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. అలాగే రిజిస్టర్ చేసిన 204 పత్రాలు ఇంకా సంబంధిత వారికి అందించకుండా కార్యాలయంలోనే నిల్వ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ అంశంపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఇక అధికారుల ఇళ్లలో నిర్వహించిన తనిఖీల్లో రూ.24.61 లక్షల నగదు, 819.5 గ్రాముల బంగారం, 2.6 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా రూ.30.1 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వం కు సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశముందని, దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.

# దొడ్డి కొమురయ్య చరిత్ర చిరస్థాయిగా నిలుస్తుంది: డిఎంహెచ్ఓ: డాక్టర్ పెండెం వెంకటరమణ

**సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 04 పల్లె వెలుగు:**



దొడ్డి కొమరయ్య చరిత్ర చిరస్థాయిగా నిలుస్తుందని డిఎంహెచ్వో డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొముర‌య్య జయంతి సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య గారి ఆశయాలు నేటికీ ప్రసంగించు కుంటున్నామని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ సందర్భంలో యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకం దార్ల కుటుంబంలో జన్మించారు, తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం మవడానికి భూమి కోసం భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమని ఆయన అన్నారు.అనంతరం వివిధ సంఘాల నాయకులు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో డిటిడిఓ శంకర్ వివిధ సంఘాల నాయకులు జి.సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి, చిన్న శ్రీరాములు, వి.సత్యనారాయణ, హుస్సేన్, రాజయ్య, లింగయ్య, పి.గామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు సంబంధిత అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన దంపతులు





పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన వై సాయి ప్రసాద్ రెడ్డి.

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని పట్టణానికి చెందిన కే.వాసుదేవ్ మరియు వారి సతీమణి కే. అన్నపూర్ణ ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గౌరవనీయులు ఆదోని నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు వై. సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఘనంగా చేరారు.ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం అభివృద్ధి పరంగా ముందుకు సాగడంలో విఫలమవుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోవడంతో ప్రజల్లో నమ్మకం కోల్పోయిందనే అభిప్రాయంతో, ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల విశ్వాసంతో, రాబోయే ఎన్నికల్లో ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా అవుతారని నమ్మకం వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఆదోని నియోజకవర్గంలో శ్రీ వై. సాయి ప్రసాద్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించడానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ధైర్యంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడీ వింగ్ కార్యదర్శి శ్రీలక్ష్మి మరియు రాష్ట్ర మహిళా వింగ్ కార్యదర్శి జులేఖ బి పాల్గొన్నారు. ఆదోనిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన పలు అభివృద్ధి పనులు, అలాగే వై. సాయి ప్రసాద్ రెడ్డి నాయకత్వం, ప్రజలతో ఉన్న అనుబంధం, ప్రతి ఒక్కరిని ప్రోత్సహించే ఆయన మంచితనం చూసి ఆకర్షితులై ఈరోజు పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

# అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం... బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

**న్యూఢిల్లీ (పల్లె వెలుగు) ఏప్రిల్ 04 :**



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది. కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

# పేదల ఇండ్లు కూలిస్తే ఉద్యమిస్తాం

**సిటీ బ్యూరో, మలక్‌పేట, ఏప్రిల్ 4 (పల్లె వెలుగు)**

కాంగ్రెస్ ప్రభుత్వం అకారణంగా పేదల ఇండ్లను కూలుస్తూ..నివాస హక్కులను కాలరాస్తున్నదని తెలంగాణ బస్తీ జేఏసీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పేదల ఇండ్లను కూల్చి పెద్దలకు కట్టబెట్టేకుట్ర చేస్తున్నదని దుయ్యబట్టారు. చాదర్‌ఘాట్ పరిధిలోని కమలానగర్ బస్తీలో శుక్రవారం మూసీ తీరాన బస్తీ జనయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీల సమస్యలపై పెద్ద ఎత్తున చైతన్యం తీసుకురావడానికి 'మూసీ తీరాన బస్తీ జనయాత్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.



## పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించాలి: కలెక్టర్



**చౌడాపూర్ ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**

పదోవ తరగతి విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నతపాఠశాల,అంగన్వాడీ కేంద్రన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోవ తరగతి పరీక్షలు జరుగుతున్న క్రమంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యా యులను అడిగి నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యా యులు బోధించాలని సూచించారు. మధ్యాహ్న భోజనా నికి సంబంధించిన వంటకాల నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందజేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ కింద మంజూరైన కిచెన్ షెడ్,బాత్ రూమ్ లను వెంటనే నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు,గర్భిణులకు అందిస్తున్న పోషక ఆహారం, గుడ్ల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీకి కలెక్టర్ సూచించారు.ఇళ్ల నిర్మాణాల్లో ఏమైనా సాంకేతిక సమస్యల ఉంటే సరిచేసి లబ్ధిదారులకు సహకరించాలన్నారు. అనంతరం ఫర్టిలైజర్,రేషన్ డీలర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను తెలుసుకొని డీలర్ల వద్ద ఎరువులు పూర్తిగా అయిపోక ముందే ముందస్తుగా ఇండెంట్ పెట్టి యూరియాను తెప్పించుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి రేణుకా దేవి,జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో సోమలింగం,ఎంఇఓ రామచందర్,సర్పంచ్ నవీన్, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కేరళంపై అవాస్తవాలను తిప్పికొట్టాలి: పినరయి విజయన్



**హైదరాబాద్: ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**

కేరళం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికార కూటమి ఎల్‌డీఎఫ్ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ధర్మదం నియోజకవర్గంలోని కన్నూర్ పొడువచెరిలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కేరళం అభివృద్ధిపై ప్రతిపక్షాలు, కిరాయి మూకలు చేస్తున్న అవాస్తవాలను తిప్పికొట్టాలని, అందుకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని, వాస్తవాలను ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. ఇటీవల కోజికోడ్‌లో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. కేరళలో సంపూర్ణ పేదరికాన్ని నిర్మూలించడమేనని మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. యూడీఎఫ్ ప్రభుత్వ హయాంలో రూ. 600గా ఉన్న సంక్షేమ పింఛనును పదేండ్లలో రూ. 2,000కి పెంచారు. ఈ మొత్తాన్ని రూ. 3,000కి పెంచుతామని ఎల్‌డీఎఫ్ వాగ్దానం చేస్తోంది.ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం కేటాయిస్తామని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రకటించింది. వేతన సంస్కరణలు అమలు చేయబడతాయి. ధరల పెంపును నిలిపివేస్తాము, సముద్ర జీవనాధార బిడ్డకు సముద్ర భద్రతను కల్పిస్తాము, కేఎస్ఆర్టీసీని లాభదాయకంగా మారుస్తాము, జల రవాణా మరియు వాటర్ మెట్రోను బలోపేతం చేస్తాము, నూతన కేరళ కోసం ప్రజా ప్రణాళికా ఉద్యమం, విద్యుత్ కోతలు లేని కేరళ, స్మార్ట్ రోడ్ల రూపకల్పన, హై-స్పీడ్ రైల్వే మరియు రైలు రవాణా నెట్వర్క్, మద్దతు ధరల పెంపు, సాంప్రదాయ పరిశ్రమల ఆధునీకరణ, తోట పంటల కోసం నూతన కార్యాచరణ కార్యక్రమం, ప్రభుత్వ రంగ విస్తరణ, పర్యాటక రంగ వృద్ధి, మిషన్ 100,000, మరియు మానవ-వన్యప్రాణుల సంఘర్షణ తగ్గింపు వంటి అనేక ప్రకటనలను మేనిఫెస్టోలో చేశారు. కాగా, ఏప్రిల్ 9న 140 అసెంబ్లీ స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న పోలింగ్ ఫలితాలు వెలువడనున్నాయి.

## వికారాబాద్‌లో వీరశైవ బసవ భవన్ ప్రారంభం

**లింగాయత్ సమాజానికి అండగా ఉంటామన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**ఎన్నేపల్లిలో వైభవంగా నూతన భవన ప్రారంభోత్సవం**

**పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య మరియు ప్రజాప్రతినిధులు**

**బసవేశ్వరుని ఆశయాల సాధనే లక్ష్యంగా అడుగులు**

**వికారాబాద్, ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**

వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో నూతనంగా నిర్మించిన 'వీరశైవ బసవ భవన్' ఈరోజు వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ఈ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లింగాయత్ సమాజం తమ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పీకర్ హామీ ఇచ్చారు. నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య గారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో భాగంగా సామాజిక భవనాల నిర్మాణం ఎంతో అవసరమని, ఇవి ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. బసవ భవన్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలోని లింగాయత్ సమాజ సభ్యులకు శుభకార్యాలు మరియు సామాజిక సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను చేపడతామని ఆమె స్పష్టం చేశారు. మహాత్మా బసవేశ్వరుడు అందించిన 'కాయకమే కైలాసం' అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా వక్తలు



పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా సమసమాజ స్థాపన కోసం బసవన్న చేసిన కృషిని కొనియాడారు. ఈ భవనం కేవలం ఒక కట్టడంగానే కాకుండా, బసవన్న తత్వచింతనను భవిష్యత్ తరాలకు అందించే కేంద్రంగా విరాజిల్లాలని స్పీకర్ కోరారు. కార్యక్రమంలో భాగంగా లింగాయత్ సమాజ సభ్యులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ గారిని ఘనంగా సన్మానించారు. తమ చిరకాల వాంఛ అయిన బసవ భవన్ నిర్మాణానికి సహకరించినందుకు వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తాను నిరంతరం శ్రమిస్తానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు లింగాయత్ సమాజానికి చెందిన పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ వేడుకతో ఎన్నేపల్లి పరిసర ప్రాంతాల్లో కోలాహలం నెలకొంది. భవన ప్రారంభం అనంతరం స్పీకర్ గారు అక్కడి సభ్యులతో కలిసి బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా –నేతన్నలపై పగ ఎందుకు

**ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**

ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న చేనేత కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా మారి, వారి జీవనాన్ని మరింత కష్టాల్లోకి నెట్టింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న చేనేత కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా మారి, వారి జీవనాన్ని మరింత కష్టాల్లోకి నెట్టింది. 2026 27 విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీకి సర్కార్ ఇచ్చిన రూ.105.54 కోట్ల ఆర్డర్‌ను రద్దు చేయడం చేనేత వర్గాల్లో తీవ్ర నిరాశను కలిగించింది. సంక్షేమ శాఖలు రూ.200 కోట్ల విలువైన దుస్తులు, దుప్పట్ల తయారీకి ఇప్పటివరకు ఆర్డర్లు ఇవ్వకపోవడం ఇటు టెస్కో, అటు చేనేత కార్మికులను తీవ్ర మనస్తాపానికి గురిచేస్తున్నది. ఒకవైపు నేతన్న అప్పులబాధతో సతమతమవుతుండగా, ఈ నిర్ణయాలు వారి బతుకులను మరింత ఆగమాగం చేస్తున్నాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే, ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎన్నో చేనేత కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉన్నది. రేవంత్ సర్కార్ తీసుకొన్న ఈ నిర్ణయం 'కంచంలోని కూడును లాక్కున్నట్లుగా' ఉన్నది. ఆర్డర్‌ను రద్దు చేయాల్సిన అవసరం ఏమున్నది? చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాల్సిన పాలకులే చేతికందిన పనిని లాక్కుంటే చేనేత కార్మికుల పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం ఇచ్చిన హామీలను గమనిస్తే.. 1. స్కూల్ యూనిఫారాలు, దుప్పట్లు, ఇతర ప్రభుత్వ అవసరాలకు చేనేత వస్త్రాల వినియోగం పెంచుతూ ప్రభుత్వ ఆర్డర్లు ఇస్తామని హామీ ఇచ్చారు. 2. నేతన్నకు చేయూత వంటి పథకాల ద్వారా నేరుగా నగదు సహాయం అందించి, కార్మికుల ఆదాయం పెంచుతామని చెప్పారు. 3. ముడిసరుకులైన నూలు, రంగులను తక్కువ ధరకు అందిస్తామని హామీ ఇచ్చారు. 4. తక్కువ వడ్డీ రుణాలు, అప్పుల భారం తగ్గించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 5. చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ కల్పించి, ఆన్‌లైన్ అమ్మకాలకు సహాయం చేస్తామని ప్రకటించారు. ఈ హామీల్లో నిజంగా ఎన్ని అమలయ్యాయన్నది ప్రతి నేత కార్మికుడికి బాగా



తెలు సు. హామీలు కాగితాలకే పరిమితం తప్ప అమలుకు నోచుకోకపోవడం చేనేతవర్గాల్లో నిరాశను మరింతగా పెంచింది. చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన కృషి కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. 'దయలేని అత్తకి దండం పెట్టినా తప్పే' అన్నట్లు దయలేని కరుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా ఏమి లాభం, చేనేత కార్మికుడికి కంఠశోష తప్ప! ఇకనైనా నేత కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారి జీవనోపాధికి భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని వారికి సరైన న్యాయం అందించాలి.

## గట్లమల్యాలలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో హరీశ్ రావు

**- గ్రామ అభివృద్ధికి కృషి కొనసాగిస్తానని హామీ**

**- రైతుబంధు, విద్యుత్ సమస్యలపై విమర్శలు**

**- అమ్మవారి ఆశీస్సులతో మంచి రోజులు వస్తాయని ఆశాభావం**

**సిద్దిపేట, ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**

గట్లమల్యాల గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు కోరారు. ఈ వేడుకలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీశ్ రావు, గట్లమల్యాల అభివృద్ధికి గతంలో తన వంతు కృషి చేశానని గుర్తు చేశారు. వాగు అవతల ఉన్న గ్రామాలకు విద్య, వైద్యం, సాగునీటి సదుపాయాలు అందించామని తెలిపారు. కోటి 60 లక్షల రూపాయలతో పీహెచ్‌సీ భవనాన్ని మంజూరు చేసి, డాక్టర్లు, సిబ్బందిని నియమించి ప్రజలకు నిరంతర వైద్యం అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంత రైతుల కోసం సబ్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేసి, వడ్లు, మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా సాగునీటి సదుపాయం కల్పించామని, ఆ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని చెప్పారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం తరపున మరియు వ్యక్తిగతంగా సహకరించానని పేర్కొన్నారు. విద్యా రంగంలో భాగంగా అక్కన్నపల్లి మోడల్ స్కూల్, గట్లమల్యాలలో ఎస్సీ బాలికల హాస్టల్‌ను మంజూరు చేశామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చామని, ప్రజల ప్రేమాభిమానాలు తనకు ఎల్లప్పుడూ ప్రేరణగా ఉంటాయని చెప్పారు. నేతన్నకు చేయూత వంటి పథకాల ద్వారా నేరుగా నగదు సహాయం అందించి, కార్మికుల ఆదాయం పెంచుతామని చెప్పారు. 3. ముడిసరుకులైన నూలు, రంగులను తక్కువ ధరకు అందిస్తామని హామీ ఇచ్చారు. 4. తక్కువ వడ్డీ రుణాలు, అప్పుల భారం తగ్గించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 5. చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ కల్పించి, ఆన్‌లైన్ అమ్మకాలకు సహాయం



చేస్తామని ప్రకటించారు. ఈ హామీల్లో నిజంగా ఎన్ని అమలయ్యాయన్నది ప్రతి నేత కార్మికుడికి బాగా తెలు సు. హామీలు కాగితాలకే పరిమితం తప్ప అమలుకు నోచుకోకపోవడం చేనేతవర్గాల్లో నిరాశను మరింతగా పెంచింది. చేనేత రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన కృషి కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. 'దయలేని అత్తకి దండం పెట్టినా తప్పే' అన్నట్లు దయలేని కరుడు కాంగ్రెస్ భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తన సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడుతూ, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరోనా కష్టకాలంలో కూడా రైతుబంధు పథకం సమర్థవంతంగా అమలైందని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతులకు మూడు పంటలుగా రైతుబంధు అందకపోవడం ఆందోళన కలిగిస్తోందని విమర్శించారు. అలాగే 24 గంటల విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏది ఏమైనా పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అమ్మవారి దయతో మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గట్లమల్యాల గ్రామం, సిద్దిపేట, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని మనసారా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఎల్లంపల్లి వేరు కాదు -కాళేశ్వరంలో భాగమే

**కాళేశ్వరం ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నపూర్ణ, రంగానాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ జలాశయాల నుంచి విడుదలయ్యే నీళ్లు కాళేశ్వరం నీళ్లు కావు..అవి ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు అనేది ఒక దుష్ప్రచారం మాత్రమే. ఈ ప్రశ్న ఇప్పటిది కాదు..పాతదే. కాళేశ్వరం ప్రాజెక్టు అందిస్తున్న ఫలితాలను గుర్తించడం ఇష్టంలేక చేస్తున్న కువిమర్శలు తప్ప వేరు కాదు. ఈ కువిమర్శలకు గతంలోనే అనేకసార్లు వివరణలు ఇచ్చి ఉన్నాను. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నపూర్ణ, రంగానాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ జలాశయాల నుంచి విడుదలయ్యే నీళ్లు కాళేశ్వరం నీళ్లు కావు..అవి ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు అనేది ఒక దుష్ప్రచారం మాత్రమే. ఈ ప్రశ్న ఇప్పటిది కాదు..పాతదే. కాళేశ్వరం ప్రాజెక్టు అందిస్తున్న ఫలితాలను గుర్తించడం ఇష్టంలేక చేస్తున్న కువిమర్శలు తప్ప వేరు కాదు. ఈ కువిమర్శలకు గతంలోనే అనేకసార్లు వివరణలు ఇచ్చి ఉన్నాను. అయినా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మళ్లీ మళ్లీ అటువంటి తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉన్నారు. ఈ ప్రాజెక్టుపై విమర్శకులు మళ్లీ ఈ చర్చను లేవనెత్తినందున వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయి? మహారాష్ట్రలో ఎగువ గోదావరి సబ్ బేసిన్‌లో నిర్మించిన జైక్వాడి డ్యామ్ నుంచి వస్తాయి. మరి మనం ఎందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీళ్లు అంటాం? జైక్వాడి డ్యామ్ నీళ్లు అనొచ్చుకదా! అట్లా ఎందుకు అనం అంటే.. ఆ ప్రాజెక్టు పరిధి దాటి, నదిపై మరో ప్రాజెక్టు కట్టినప్పుడు, ఆ ప్రాజెక్టుకు ఒక పేరు పెట్టుకుంటాం కనుక అక్కడ నుంచి సరఫరా అయ్యే నీటిని ఆ ప్రాజెక్టు పేరుతోనే పిలుస్తాం. ఇదే సూత్రం కాళేశ్వరం ప్రాజెక్టుకు కూడా వర్తిస్తుంది. అన్నపూర్ణ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించినవే. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలు వేరుగా నిర్మించిన జలాశయాలు అయినప్పటికీ అవి కాళేశ్వరం వ్యవస్థలో విడదీయరాని భాగంగా మారాయి. ఈ రెండూ కూడా కాళేశ్వరం వ్యవస్థలో కీలకమైన బ్యాలెన్సింగ్ జలాశయాలుగా మారిపోయిన సంగతి ప్రాజెక్టు విమర్శకులు గురించకపోవడం శోచనీయం. కాళేశ్వరం కాకుండా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించినా ఎల్లంపల్లి, మిడ్‌మానేరు జలాశయాలు ఆ ప్రాజెక్టులో భాగం అయ్యేవి కావా? అప్పుడు కూడా ఈ విమర్శకులు ఆ నీళ్లను ఎల్లంపల్లి నీళ్లు అనేవారా? లేక ప్రాణహిత-చేవెళ్ల నీళ్లు అనేవారా? జలసంఘం కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి లభ్యత 240 టీఎంసీలుగా పేర్కొన్నది. ఇందులో గోదావరి నుంచి ఎత్తిపోసుకొనే నీరు 195 టీఎంసీలు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో లభ్యమయ్యే నీరు 20 టీఎంసీలు, ఆన్‌లైన్ చెరువుల పరీవాహక ప్రాంత నీటి లభ్యత 10 టీఎంసీలు, ఆయకట్టు ప్రాంతంలో లభ్యమయ్యే భూగర్భ జలాలు 25 టీఎంసీలు, మొత్తం 250 టీఎంసీలు. ఆవిరి నష్టాలు 10 టీఎంసీలు తీసివేస్తే నికరంగా లభ్యమయ్యే నీరు 240 టీఎంసీలు. ఇందులో నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతిపాదించిన నీటి వినియోగం ఇలా ఉన్నది. కొత్త ఆయకట్టుకు (18.25 లక్షల ఎకరాలు) సాగునీరు-134.5 టీఎంసీలు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు, వరద కాలువ, ఆయకట్టు స్థిరీకరణ (18.82 లక్షల ఎకరాల్లో మొత్తంగా 25% నీటి కొరతను పరిగణించి)-34.5 టీఎంసీలు, హైదరాబాద్ నగరానికి నీటి సరఫరా30 టీఎంసీలు, దారిపొడుగునా గ్రామాలకు తాగునీరు10 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాలకు16 టీఎంసీలు,



ఆవిరి నష్టాలు12 టీఎంసీలు, మొత్తం 237 టీఎంసీలు. ఈ వాస్తవాలను గమనిస్తే..ఎల్లంపల్లి వద్ద లభ్యమయ్యే 20 టీఎంసీల నీరు కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమేనని తెలిసిపోతుంది. కేంద్ర జలసంఘం ఆమోదించిన ఈ గణాంకాలను చూసిన తర్వాత కూడా వీరి కండ్లు తెరుచుకోకపోతే ఇక ఎవరైనా చేసేదేమీ ఉండదు. వారి అజ్ఞానానికి చింతించడం తప్ప. ఇకపోతే..ముందు వివరించిన విధంగా నదిపై ఒక ప్రాజెక్టు పరిధి దాటి మరో ప్రాజెక్టు కట్టినప్పుడు కచ్చితంగా కొత్తగా కట్టిన ప్రాజెక్టు పేరుతోనే పిలుస్తాం. కనుక కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన రిజర్వాయర్ల నుంచి విడుదలయ్యే నీళ్లను కాళేశ్వరం నీళ్లు అనే అంటాం తప్ప ఎల్లంపల్లి నీళ్లు అనడానికి లేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి సరఫరా అనేది మూడు విధాలుగా జరుగుతుంది. ఈ అంశాన్ని కూడా గతంలో అనేకసార్లు వివరించాం. మొదటిది శ్రీరాంసాగర్‌కు వరద వచ్చినప్పుడు వరద కాలువ ద్వారా మిడ్‌మానేరుకు, కాకతీయ కాలువ ద్వారా దిగువ మానేరు చేరతాయి. ఇవి పోగా ఇంకా వరద ఉంటే గేట్ల ద్వారా నదిలోకి వదులుతారు. అవి ఎల్లంపల్లికి వెళ్తాయి. ఎల్లంపల్లి నిండితే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డకు వెళ్తాయి. ఆ తర్వాత తుపాకులగూడెం ద్వారా పోలవరానికి వెళ్తాయి. శ్రీరాంసాగర్‌కు కనీసం మూడేండ్లకు ఒకసారైనా వరద వచ్చే అవకాశం ఉన్నదని గత 25 ఏండ్ల వరద చరిత్ర చూస్తే తెలుస్తున్నది. శ్రీరాంసాగర్‌కు వరద వచ్చిన స్థితిలో కాళేశ్వరం లింక్-1 పంపులు (మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి), లింక్-2 పంపులు (ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు) తిప్పే అవసరం రాదు. ఇక రెండో స్థితి..శ్రీరాంసాగర్‌కు వరద రాకున్నా ఎల్లంపల్లికి కడెం నది నుంచి, శ్రీరాంసాగర్-ఎల్లంపల్లి మధ్య ఉన్న పరీవాహక ప్రాంతం నుంచి వరద వచ్చే అవకాశం ఉన్నది. ఈ స్థితిని వర్షాకాలంలో ప్రతీ ఏటా చూస్తాం. ఈ స్థితిలో కాళేశ్వరం లింక్-1 పంపులు తిప్పే అవసరం రాదు. ఎల్లంపల్లి నుంచే లింక్-2 పంపులు తిప్పి నీటిని మిడ్‌మానేరుకు చేరవేయడం, అక్కడి నుంచి ఎగువకు కొండపోచమ్మ సాగర్ దాకా ఎత్తిపోయడం, దిగువ మానేరుకు, అక్కడి నుంచి కాకతీయ కాలువ ద్వారా శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండో దశ ఆయకట్టుకు నీటి సరఫరా, పునరుజ్జీవన పథకం ద్వారా శ్రీరాంసాగర్ జలాశయానికి నీటిని ఎత్తిపోయడం జరుగుతుంది. ఇక మూడోది.. పై రెండుచోట్ల నీటి లభ్యత లేని సందర్భాల్లో మాత్రమే లింక్-1, లింక్-2 పంపులను తిప్పవలసిన అవసరం ఏర్పడుతుంది. ఎన్నో నెలలు, ఎన్నో వందల గంటలు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఆర్ విద్యాసాగర్‌రావు, ఇతర విశ్రాంత ఇంజనీర్లతో మేథోమధనం జరిగిన తర్వాతనే ప్రాజెక్టు ఒక స్వరూపం సంతరించుకొన్నది. అందుకు నేను ప్రత్యక్ష సాక్షిని. శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరు, వరద కాలువ ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టు స్థిరీకరణ అన్నది కాళేశ్వరం ప్రాజెక్టు ప్లానింగ్‌లో ఒక ముఖ్యమైన అంశం. ఈ ఇరిగేషన్ ప్లానింగ్‌ను కేంద్ర జల సంఘం కూడా ఆమోదించింది. స్థిరీకరణకు నీటి కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ వాస్తవాలు తెలియనివారే కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలకు పూనుకొంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, టూరిజం, పట్టణాభివృద్ధి, పర్యావరణం, దేశీయ జల రవాణా, ఆయకట్టు స్థిరీకరణ..తదితర రంగాలను ప్రభావితం చేసి తెలంగాణ సమగ్ర వికాసానికి దోహదం చేసే ఒక ప్రగతి రథంగా మారింది.తెలంగాణ పర్యాటకం కాళేశ్వరం ప్రాజెక్ట్ 2019 నుంచి 2023 మొత్తం 20,33,572 ఎకరాలకు (కొత్త + స్థిరీకరణ కలిపి) విజయవంతంగా నీటిని అందించింది. ఇందులో కొత్త ఆయకట్టును సృష్టించడంతో పాటు శ్రీరాంసాగర్ మొదటి దశ, రెండవ దశ ఆయకట్టుకు, నిజాంసాగర్ ఆయకట్టుకు కలిపి 17 లక్షల ఎకరాలకు పైగా స్థిరీకరించడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో ఏండ్ల తరబడి ఉన్న చారిత్రక కరవులను, వ్యవసాయ సంక్షోభాన్ని శాశ్వతంగా నిర్మూలించడంలో కాళేశ్వరం దోహదం చేసింది. కాళేశ్వరం కారణంగా తెలంగాణ వ్యవసాయం చారిత్రాత్మక వృద్ధి సాధించింది. మొత్తం పంట దిగుబడి 1.07 కోట్ల టన్నుల (2013-14) నుంచి 4.65 కోట్ల టన్నుల (2022-23)కు పెరిగింది. అంటే నాలుగు రెట్లు పెరిగింది. వరి ఉత్పత్తి 2014లో 68 లక్షల టన్నుల నుంచి 2023 నాటికి 2.70 కోట్ల టన్నులకు పెరిగింది. సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాల నుంచి 2.20 కోట్ల ఎకరాలకు భారీగా విస్తరించింది. ఇటీవల భారత ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి విడుదల చేసిన జాతీయ ఆర్థిక సర్వేలో ఈ వాస్తవాన్ని గుర్తించి ఈ కింది విధంగా నమోదు చేసింది. కాళేశ్వరంలో భారీ జలాశయాలు నిర్మించిన కారణంగా రాష్ట్రంలో భూగర్భ జలాల మట్టం సగటున 5.36 మీటర్లు పెరిగినట్టు భూగర్భ జల శాఖ వెల్లడించింది. కాళేశ్వరంలో భారీ జలాశయాల నిర్మాణం జరిగినందున మంచినీటి చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మత్స్య శాఖ గణాంకాల ప్రకారం..2016-17లో 1,93,732 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. వాటి విలువ రూ.1,356.61 కోట్లు. 2021-22లో చేపల ఉత్పత్తి 3,49,000 మెట్రిక్ టన్నులు. వాటి విలువ రూ.3,141 కోట్లు. నాలుగేండ్లలోనే రాష్ట్రంలో చేపల ఉత్పత్తి దాదాపు రెండు రెట్లు పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వ వర్గాలు గాని, ప్రాజెక్టు విమర్శకులు గాని ఈ బృహత్తర విజయాలను ఎట్లాగూ అంగీకరించరు. కానీ ప్రజలకు ఈ వాస్తవాలు అనుభవంలో ఉన్నవే. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల సాగు, తాగునీటి ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఉద్దేశించిన సమీకృత గోదావరి వ్యాలీ అభివృద్ధి పథకంగా నిలబడిన వాస్తవాన్ని ఎవరు కాదన్నా వాస్తవం మాత్రం అదే.తెలంగాణ పర్యాటకం ఇక్కడ మరో ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించాలి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎఫ్ఆర్ఎల్ 332 మీటర్లు, మల్లన్నసాగర్ రిజర్వాయర్ ఎఫ్ ఆర్ఎల్ 557 మీటర్లు. అంటే శ్రీరాంసాగర్ కంటే మల్లన్నసాగర్ 225 మీటర్ల ఎక్కువ ఎత్తులో ఉన్నది. ఒకవేళ కాళేశ్వరంప్రాజెక్టు పంపింగ్ వ్యవస్థ లేకుండా 225 మీటర్ల ఎత్తుకు నీళ్లు ఎలా వస్తాయి? అలాగే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎఫ్ఆర్ఎల్ 148 మీటర్లు, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ ఎఫ్ఆర్ఎల్ 618 మీటర్లు. అంటే ఎల్లంపల్లి కంటే కొండపోచమ్మసాగర్ 470 మీటర్లు ఎక్కువ ఎత్తున ఉంది. అలాంటప్పుడు నంది (223 మీ), గాయత్రి పంప్ (మిడ్ మానేరు (318 మీ), అన్నపూర్ణ (397 మీ), రంగనాయకసాగర్ (490 మీ), మల్లన్నసాగర్ (557 మీ), కొండపోచమ్మసాగర్ (618 మీ). వీటికి నీళ్లు కాళేశ్వరం ప్రాజెక్టు పంపింగ్ వ్యవస్థ లేకుండానే ఆకాశమార్గాన ఏమైనా వస్తున్నాయా? ఈ విషయంలో విమర్శకుల వద్ద సమాధానం ఉందా? కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నవారు పై ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అదే సమయంలో తెలంగాణ ప్రజలు ఈ విమర్శకుల దుష్ట ఆలోచనలపై ఒక కన్నేసి ఉండవలసిన అవసరం ఉన్నది. పాలను, నీళ్లను వేరు చేసి చూడగల చైతన్యాన్ని ప్రోది చేసుకోవాలి. లేనట్టయితే నష్టపోయేది తెలంగాణ రాష్ట్రం, ప్రజలు.

# గిరిజనుల భూములపై కాంగ్రెస్ కత్తి

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 4/సంస్థాన్ నారాయణపురం: (పల్లె వెలుగు):**




పోలీస్ బెటాలియన్ పేరుతో కొల్లగొట్టే కుట్ర । గిరిజన భూములపై కాంగ్రెస్ సర్కార్ కన్ను పడింది. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న లంబాడీల భూములను పోలీస్ బెటాలియన్ పేరుతో స్వాధీనం చేసుకొనేందుకు స్కెచ్ వేసింది. గిరిజన భూములపై కాంగ్రెస్ సర్కార్ కన్ను పడింది. తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న లంబాడీల భూములను పోలీస్ బెటాలియన్ పేరుతో స్వాధీనం చేసుకొనేందుకు స్కెచ్ వేసింది. కనీసం రైతులకు కూడా సమాచారం ఇవ్వకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నది. దీంతో గిరిజనులు పోరుబాటకు సిద్ధమవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 255లో 144 ఎకరాల భూమి ఉన్నది. ఇందులో ఇప్పటికే 11 ఎకరాలు సింగిల్ విండో గోదాం నిర్మాణం, సబ్ మార్కెట్ యార్డు కోసం కేటాయించారు. రెండున్నర ఎకరాల్లో గాంధీనగర్ తండాకు చెందిన గిరిజనులు ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారు.తెలంగాణ పర్యాటకం. 1970 నుంచి 2001 వరకు ఆయా ప్రభుత్వాలు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా 130 నిరుపేద, గిరిజనులకు లావణి పట్టాలు పంపిణీ చేశారు. నాడు పూర్తిగా రాళ్లురప్పలతో నిండిన ఎర్రమట్టి గుట్టను పేదలు చెమటోడ్చి, ఏండ్ల తరబడి చదును చేసి, లక్షల రూపాయలు ఖర్చు పెట్టి వ్యవసాయ యోగ్యంగా మార్చుకున్నారు. అందులో ఉలువలు, కందులు, పెసర్లు సాగు చేస్తున్నారు. కొందరు పశువులు, గొర్రెలు, మేకలు మేపుతూ జీవనం సాగిస్తున్నారు. మునుగోడు ఉపఎన్నిక తర్వాత వీరిలో 56 మందికి బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పట్టాలు కూడా అందించింది. మిగతా వారికి కొత్త పాస్‌బుక్‌లు ప్రాసెస్‌లో ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగుకు యోగ్యంకాని భూములు అంటూ 84.25 ఎకరాలను కొత్తగా ఏర్పాటు చేయనున్న పోలీస్ బెటాలియన్‌కు కేటాయించినట్టు తెలుస్తున్నది. హైదరాబాద్‌కు దగ్గరలో ఉండటంతో అనువుగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలో పోలీస్ పోస్టుల భర్తీ ఉంటుందని, వారిని బెటాలియన్‌లో సర్దుబాటు చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. సర్కార్‌ది ఇదేం తీరు. సాధారణంగా ప్రభుత్వానికి భూములు అవసరమైతే భూసేకరణకు నిబంధనల ప్రకారం ముందుకెళ్తారు. ముందస్తుగా సదరు రైతులకు నోటీసులు జారీ చేస్తారు. భూసేకరణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. రైతులతో సమావేశాలు, చర్చలు జరుపుతారు. పరిహారం, ఇతర అంశాలను వివరిస్తారు. కానీ, సంస్థాన్ నారాయణపురంలో మాత్రం ఏదీ సరిగ్గా నడుస్తున్నట్టు కనిపించడంలేదు. ఏదీ అడిగినా తమకేం తెలియదని అధికారులు చెప్తున్నారు. గతంలోనూ పాస్‌బుక్ ఉండగా, 56 మందికి కొత్త పాస్‌బుక్‌లు వచ్చాయి. మరికొంత మందికి రావాల్సి ఉన్నది. ఒకవేళ ప్రభుత్వ అవసరాల కోసం భూములు తీసుకోవాల్సి వచ్చినా పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. వీటిపై అసలు స్పష్టతే లేదు. పోలీసులు అధికారులు మాత్రం సంస్థాన్ నారాయణపురంలోనే బెటాలియన్ అని ప్రకటించారు. దీంతో ఏం జరుగుతుందో తెలియక గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా న్యాయం చేస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపుకొన్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో గిరిజనులు పోరుబాటకు సన్నద్ధమవుతున్నారు. భూములు పోతే జీవనాధారం కష్టమవుతుందని, బతికేదెలా అని ప్రశ్నిస్తున్నారు. పోలీస్ బెటాలియన్‌కు భూములు అవసరమైతే రాచకొండ ప్రాంతంలోని ఖాళీ భూములు ఇచ్చుకోవాలని, తమ భూముల్లో బెటాలియన్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సెంటు భూమి కూడా ఇవ్వం. రాళ్లురప్పలుగా ఉన్న భూమిని చదు ను చేసుకొని తరతరాలుగా సాగు చేసుకుంటున్నాం. గిరిజన తండా ప్రజల భూము లు లాక్కొని పోలీస్ బెటాలియన్‌కు కేటాయించడం తీవ్ర అన్యాయం. ప్రాణాలు పోయినా సరే పోలీస్ బెటాలియన్ కోసం సెంట్ భూమి కూడా వదులుకోం. మెగావత్ నరసింహ, బాధితుడు రాజగోపాల్‌రెడ్డి సమాధానం చెప్పాలి. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 255 సర్వే నంబర్‌లోని భూముల పట్టాలు అందించి రైతులందరికీ న్యాయం చేస్తామని గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఎన్నికలు ముగిశాక పోలీస్ బెటాలియన్‌కు కేటాయిస్తున్నామనడం ఎంతవరకు సమంజసమో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమాధానం చెప్పాలి.

# లింగ నిర్ధారణపై కఠిన చర్యలు తీసుకుంటాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరిక
- అల్ట్రాసౌండ్ కేంద్రాలకు కఠిన నిబంధనలు
- లింగ సమానత్వం కాపాడాలని పిలుపు

**వరంగల్, ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**




గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటి చట్టవిరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలో చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి ఇవి ప్రధాన కారణమవుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని ఆదేశించారు. సంబంధిత నిబంధనలు పూర్తిగా పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్కడైనా లింగ నిర్ధారణ జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100, ఎస్‌బి కంట్రోల్ రూమ్ నంబర్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారం లేకుండా ఈ అక్రమాలను అరికట్టడం సాధ్యం కాదని పేర్కొన్నారు.

# ట్రామా మరియు కాంక్లిఫ్ట్ మెడికేర్ జాతీయ సదస్సు

- ప్రధాన అతిథిగా గవర్నర్ శివప్రతాప్ శుక్ల హాజరు
- హైదరాబాద్‌లో వైద్య రంగ నిపుణుల సమాగమం
- అత్యవసర వైద్య సేవలపై చర్చలు

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల ప్రధాన అతిథిగా ట్రామా మరియు కాంక్లిఫ్ట్ మెడికేర్ పై నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సు లక్నోకు చెందిన ఆక్యూట్ కేర్, ట్రామా మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మెడికవర్ ఆసుపత్రుల సహకారంతో హైదరాబాద్‌లోని బ్లూ ప్లానెట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలు, విపత్తులు, సంక్షోభ పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించడం ఎంతో కీలకమని అన్నారు. ట్రామా కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

# గ్యాస్ ఏజెన్సీల బ్లాక్ దందా



**మేడ్చల్-మల్కాజిగిరి ఏప్రిల్ 04 (పల్లె వెలుగు) :**

మొన్న శ్మశాన వాటిక.. నిన్న ఓ గోదాం.. ఇప్పుడు ఓటీపీ మోసాలు.. సిలిండర్‌లను పక్కదారి పట్టించి కోట్ల రూపాయలు కొల్లగొట్టడానికి గ్యాస్ ఏజెన్సీలు తమ చేతివాటం చూపిస్తున్నాయి. మీకు ఓటీపీ వచ్చిందని అమాయకులకు ఎరవేసి బ్యాంక్ ఖాతాల నుంచి లక్షల రూపాయలు కొల్లగొట్టే సైబర్ నేరస్తులను ఇప్పటి వరకు చూశాం. ఒక్క ఏజెన్సీ రూ. 70 లక్షల వరకు అక్రమార్జన. వినియోగదారుల పొట్టకొట్టి కోట్లు ఒక్కో సిలిండర్ 3వేల వరకు విక్రయం..కమర్షియల్ అయితే రూ.5 వేల వరకు చోద్యం చూస్తున్న ఏఎస్ఓలు మొన్న శ్మశాన వాటిక.. నిన్న ఓ గోదాం.. ఇప్పుడు ఓటీపీ మోసాలు.. సిలిండర్‌లను పక్కదారి పట్టించి కోట్ల రూపాయలు కొల్లగొట్టడానికి గ్యాస్ ఏజెన్సీలు తమ చేతివాటం చూపిస్తున్నాయి. మీకు ఓటీపీ వచ్చిందని అమాయకులకు ఎరవేసి బ్యాంక్ ఖాతాల నుంచి లక్షల రూపాయలు కొల్లగొట్టే సైబర్ నేరస్తులను ఇప్పటి వరకు చూశాం. కానీ ఇప్పుడు అదే ఓటీపీ మోసాలతో గ్యాస్ సిలిండర్‌లను దోచుకుంటున్న వైనం కలకలం రేపుతున్నది.తెలంగాణ పర్యాటకం. ఇరాన్-ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో ఏర్పడిన ఇంధన కొరతతో నగరంలో సిలిండర్‌లకు డిమాండ్ పెరిగిన విషయం తెలిసిందే. గ్యాస్ బుకింగ్ చేసి నెలరోజులు గడిచినా సిలిండర్ అందడంలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏజెన్సీలు వినియోగదారులకు అందాల్సిన సిలిండర్‌లను పక్కదారి పట్టిస్తున్నారు. అందులో భాగంగానే ఏజెన్సీలు కొన్ని బ్లాక్ దందా ముఠాను నియమించుకున్నాయి. ఎవరైతే ఇప్పటికే గ్యాస్ బుకింగ్ చేసుకున్నారో వారికి ఫోన్ చేసి ఓటీపీలు చెప్పాలంటూ అడుగుతున్నారు. సిలిండర్ వచ్చాక కదా ఓటీపీ చెబుతామంటే.. లేదు ఓటీపీ చెబితేనే సిలిండర్ వస్తుందని లేకపోతే క్యాన్సల్ అవుతుందని అనడంతో చాలా మంది ఓటీపీలు చెప్పేస్తున్నారు. దీంతో వారి సిలిండర్‌లను బ్లాక్ దందాకు తరలిస్తున్నారు. ఒక్కో సిలిండర్‌ను రూ. 3 వేల వరకు విక్రయిస్తున్నారు. వాణిజ్య సిలిండర్‌ను రూ.4-5వేల వరకు అమ్మేస్తున్నారు. ఒక్కో ఏజెన్సీ రోజుకు ఇలా సరాసరి 50-70 గ్యాస్ సిలిండర్‌లను పక్కదారి పట్టిస్తున్నారు. అంటే ఈ లెక్కన ఒక్క ఏజెన్సీ సుమారు రెండు లక్షల రూపాయలను బ్లాక్ మార్కెట్‌లో కొల్లగొడుతున్నది. వాణిజ్య సిలిండర్‌లతో కలిపి నెలకు సుమారు 50-70 లక్షల వరకు అక్రమంగా సంపాదిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఏఎస్ఓల మౌనం..! గ్యాస్ ఏజెన్సీలను పర్యవేక్షించాల్సిన ఏఎస్ఓలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఓవైపు కలెక్టర్ ఇంధన సరఫరా సరిపడా ఉందని చెబుతున్నా.. అందుకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో ఏజెన్సీలు వ్యవహరిస్తున్నాయి. డీఏపీ నెంబర్‌లు వచ్చినప్పటికీ బిల్లింగ్ ప్రక్రియ పూర్తైనా సిలిండర్‌లు వినియోగదారులకు ఇవ్వడం లేదు. అదేంటని అడిగితే సిలిండర్‌ల కొరత ఉందని చెబుతున్నారు. ఓ వినియోగదారుడు డబ్బులు చెల్లించి, డీఏపీ నంబర్ వచ్చినప్పటికీ సిలిండర్ ఎందుకు ఇవ్వరు అని అడిగితే "ఎక్కువ మాట్లాడితే సిలిండర్ కనెక్షన్ రద్దు చేస్తా' అంటూ ఏజెన్సీ సిబ్బంది బెదిరింపులకు దిగుతున్నారు. అక్రమంగా సంపాదిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఏఎస్ఓల మౌనం..! గ్యాస్ ఏజెన్సీలను పర్యవేక్షించాల్సిన ఏఎస్ఓలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఓవైపు కలెక్టర్ ఇంధన సరఫరా సరిపడా ఉందని చెబుతున్నా.. అందుకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో ఏజెన్సీలు వ్యవహరిస్తున్నాయి. డీఏపీ నెంబర్‌లు వచ్చినప్పటికీ బిల్లింగ్ ప్రక్రియ పూర్తైనా సిలిండర్‌లు వినియోగదారులకు ఇవ్వడం లేదు. అదేంటని అడిగితే సిలిండర్‌ల కొరత ఉందని చెబుతున్నారు. ఓ వినియోగదారుడు డబ్బులు చెల్లించి, డీఏపీ నంబర్ వచ్చినప్పటికీ సిలిండర్ నగరంలో శుక్రవారం పలు ఏజెన్సీల్లో వినియోగదారులు తమకు సిలిండర్ బుకింగ్ నంబర్ వచ్చిందని, ఓటీపీ అడిగారని చెబుతూ వందల సంఖ్యలో ఏజెన్సీలను ఆశ్రయించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆ సిలిండర్‌లన్నీ ఎటు వెళ్లాయి? ఎవరికీ పంపించారు? ఎంత డబ్బులు వసూలు చేశారు? అని వినియోగదారులు సిబ్బందిని ప్రశ్నించారు. వారు తమకు సబంధం లేదని, ఓటీపీలు మీరెందుకు చెప్పారంటూ బెదిరించే యత్నం చేశారు. ఏజెన్సీలు చేస్తున్న మోసాలపై సంబంధిత ఏఎస్ఓలకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. సర్వర్ సమస్యలు సాంకేతిక సమస్యలను బూచిగా చూపి ఏజెన్సీ సిబ్బంది చాలా మంది కస్టమర్లను వెనక్కి పంపిస్తున్నారు. సిలిండర్ బుకింగ్ మినహా ఇతర అంశాలను పట్టించుకోవడం లేదు. కేవైసీ, బయో మెట్రిక్, చిరునామా మార్పు తదితర పనులపై వచ్చే వినియోగదారులకు సర్వర్ డౌన్ అంటూ చెప్పి పంపిస్తున్నారు. బ్లాక్ రూట్‌లో వచ్చే వారి పనులు చేస్తున్నారని ఓ వినియోగదారుడు ఆరోపించాడు. సిలిండర్ డబ్బులు చెల్లించినప్పటికీ వారి సర్వర్‌లో అప్‌డేట్ కాలేదంటూ బిల్లింగ్ ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారు. సాకులతో సిలిండర్‌లను బ్లాక్ మార్కెట్‌కు తరలించి డబ్బు చేసుకుంటున్నారు. మేడ్చల్ జిల్లాలో యథేచ్ఛగా దందా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో వాణిజ్య సిలిండర్ ధర ఎకంగా రూ. 6 వేలకు బ్లాక్‌లో విక్రయిస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. 20 కిలోలు ఉండే వాణిజ్య సిలిండర్ ధర రూ. 21 వందలు ఉండగా, ప్రస్తుతం మూడింతలు పెంచి మరి డిమాండ్‌తో బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. జిల్లాలో మొత్తంగా 52 వివిధ గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. గ్యాస్ కొరత లేదని అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ వంట గ్యాస్ కోరత తీవ్రంగా కనిపిస్తున్నది. గ్యాస్ కొరత లేనట్లయితే సిలిండర్లను బుక్ చేసుకున్న 25 రోజుల వరకు ఇంటికి రాకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులును ఎదుర్కొంటున్నారు. వంట గ్యాస్ సిలిండర్లపై ఇంత ఇబ్బందులు పడుతున్నా.. అధికారులు ఏజెన్సీలపై కన్నెత్తి చూడటం లేదు. ఫోన్ చేస్తే కనీసం ఎత్తక పోగా, ఎత్తితే మాత్రం విసుగుగా సమాధానం ఇస్తున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు.

# తెలంగాణ అమర వీరుల త్యాగ ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాకారమైంది

**హైదరాబాద్: ఏప్రిల్ 04 (పల్లె వెలుగు):**

రాజ్యసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కేఆర్ సురేశ్‌రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగసింది. ఎన్నో ఏండ్ల పోరాటం, రాజ్యసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కేఆర్ సురేశ్‌రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగసింది. ఎన్నో ఏండ్ల పోరాటం, అమర వీరుల త్యాగ ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాకారమైంది. 2015 అక్టోబర్ 22న అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కేసీఆర్ ఆ కార్యక్రమానికి హాజరవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కార్యక్రమంలో కేసీఆర్ ఏం మాట్లాడుతారా? అని అందరూ ఎదురుచూడసాగారు. అప్పుడు కేసీఆర్ 'ఒకే శరీరానికి రెండు కండ్లు తెలంగాణ, ఆంధ్ర' అని అన్నారు. ఆ మాట అన్నది మొదలు..అప్పటి నుంచి మా నాయకుడు కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ ప్రజలు అదే భావనతో ఉన్నాం. 'ప్రాంతాల వారీగా వేరవుదాం. అన్నదమ్ములుగా కొనసాగుదాం' అని మా నాయకుడు కేసీఆర్ కూడా ఎన్నోసార్లు ఇదే విషయాన్ని చెప్పారు కూడా. రాష్ట్రాల మధ్య సోదరభావాన్ని మా నాయకుడు కేసీఆర్ ఎల్లప్పుడూ కోరుకొన్నారు. ఎందుకంటే, ఈ రెండు రాష్ట్రాల బలాలేమిటో, తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేస్తే ప్రజలకు జరిగే ప్రయోజనమేమిటో కూడా కేసీఆర్‌కు తెలుసు. అయితే, రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత తెలంగాణ మీద కుట్రలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి ఉదాహరణలు కూడా చెప్తాను. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడగానే.. తల్లిని చంపి బిడ్డను బతికించారని, తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించారని గత 12 ఏండ్లుగా మాట్లాడుతూనే ఉన్నారు. 7 మండలాలు ఏపీకి ఇచ్చారు. విభజన బిల్లును మరింత మెరుగ్గా తీసుకురావడానికి గడిచిన పన్నెండేండ్లలో ఎన్ని సవరణలు చేశారని ఈ సందర్భంగా నేను అడుగుతున్నా. దీనికి సంబంధించి నా దగ్గర రికార్డులు కూడా ఉన్నాయి. ఆ రికార్డుల ప్రకారం 2014 నుంచి ఇప్పటివరకూ కేవలం రెండు సవరణలు మాత్రమే చేశారు. మొదటి సవరణలో ఏంచేశారో తెలుసా? తెలంగాణలోని ఖమ్మం నుంచి 7 మండలాలను విడదీసి ఏపీలో కలిపారు. దీనికి మా ప్రభుత్వం నుంచి అనుమతిని కూడా తీసుకోలేదు. అసెంబ్లీలో అసలు చర్చే జరుగలేదు. జబర్దస్తీతో ఏపీలో కలిపేశారు. మా అనుమతి లేకుండా ఏపీకి ఇచ్చిన ఆ 7 మండలాలను తిరిగి తెలంగాణకు వెనక్కి ఇవ్వాలని ఇప్పుడు నేను అడుగుతున్నా. మహాభారతంలో పాండవులు నాడు ఐదు ఊళ్లు అడిగినట్టుగా నేడు ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలుపాలని అభ్యర్థిస్తున్నా. భద్రాచలానికి ఆనుకొని ఉన్న ఈ ఐదు గ్రామాలు తెలంగాణ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నాయి. భద్రాద్రి రామాలయ భూములు ఆ గ్రామాల్లోనే ఉన్నాయి. ఏపీ ప్రగతి పథంలో సాగాలని, అభివృద్ధి చెందాలని మేము కూడా కోరుకొంటున్నాం. అయితే, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ బిల్లుగా మార్చవద్దని ఈ సందర్భంగా కోరుకొంటున్నా. కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుంచి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ.. దేశంలోనే నంబర్ వన్ స్టేట్‌గా మా నాయకుడు కేసీఆర్ తీర్చిదిద్దారు. ఇక్కడ కూర్చున్న ప్రతీ మంత్రి, వారికి సంబంధించిన అన్ని మంత్రిత్వ శాఖల నుంచి తెలంగాణకు ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చాయి. ఎంతోమంది అమరవీరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్టేట్‌గా మారాలని మా నాయకుడు కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకోవడం వల్లనే ఇది సాధ్యమైంది. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ వరిని పండిస్తున్న దేశంగా భారత్ నిలిచిందని ఆ రోజు బడ్జెట్‌లో మీరే చెప్పారు. దానికి కారణం తెలంగాణే. వరి దిగుబడిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలవడంతో ఈ రికార్డు సాకారమైంది. కాళేశ్వరంపై అబద్ధాలా? కేంద్రప్రభుత్వం నుంచి ఒక్క పైసా సాయం అందకపోయినా.. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీపర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిర్మించింది. ఇప్పుడు చాలా ఆవేదనతో కొన్ని మాటలు చెప్తున్నా.. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆ రోజు ఏమన్నారు అధ్యక్షా..? లక్ష కోట్లు నీటిలో ఒక్కసారిగా కొట్టుకుపోయాయని అంటారా?? ఇది ముమ్మాటికీ సభను తప్పుదోవ పట్టించడమే! ఈ క్రమంలో అసలు కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఏమిటో ఈ సభ ద్వారా యావత్తూ ప్రజానీకానికి నేను చెప్పదలుచుకొన్నా. కాళేశ్వరం అంటే ఒక బరాజ్ కాదు.. అది మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 15 వేల కిలోమీటర్ల పైప్‌లైన్లు, 25 టన్నెళ్లు, ఇంకా మరెన్నో సబ్‌స్టేషన్లతో కూడిన అతిపెద్ద వ్యవస్థ. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వల్ల కేవలం ఒకే ఒక్క వానతో ఆ బరాజ్‌లోని కేవలం రెండే రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయి. దానిని రిపేరు చేయడానికి కేవలం రూ.300 కోట్లు అవసరమవుతాయి. ఆ కొద్దిపాటి నిధులు వెచ్చించి ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. కేంద్రం సహాయం చేయకున్నా కేసీఆర్ దార్శనికతతో కాళేశ్వరం పూర్తిచేయడం వల్లే నేడు తెలంగాణ దేశంలోనే ధాన్యం ఉత్పత్తిలో నంబర్ వన్ స్థానానికి చేరుకుంది. ఈ విజయానికి తెలంగాణ రైతాంగం, బీఆర్ఎస్ ప్రభుత్వం పడిన శ్రమ కారణం. మంత్రి క్షమాపణలు చెప్పాల్సిందే ఈ



వాస్తవాలను ఏ మాత్రం పట్టించుకోకుండా కేంద్రమంత్రి రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ ఎలా మాట్లాడుతారు అధ్యక్షా?! దీనికి సంబంధించి ఒక రిప్రజెంటేషన్‌ను నేను పంపిస్తున్నాను. దయచేసి వాస్తవాలను గ్రహించి, తప్పులను సవరించాల్సిందిగా మనవి చేస్తున్నాను. ఈ వ్యాఖ్యలు చేసిన వాళ్లు వెంటనే సభకు క్షమాపణ చెప్పాలి. అలాగే, కేంద్రమంత్రి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి. అబద్ధాలతో సభను తప్పుదోవ పట్టించిన మంత్రిపై సభా హకుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం. ఏపీ నుంచి హైదరాబాద్‌కు ఏపీ అభివృద్ధికి మా వంతు సాయం ఉంటుందని మేం ఇప్పటికే ఎన్నోసార్లు చెప్తూ వస్తున్నాం. ఎందుకంటే తెలుగు ప్రజల సామర్థ్యం, బలాబలాలు ఏంటో మాకు తెలుసు. ఏపీకి అతి పొడవైన తీర ప్రాంతం ఉన్నది. ఆ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరమూ ఉన్నది. ప్రపంచ యవనికపై ఆ రాష్ట్రానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఈ రోజుకీ ఎంతోమంది ఆంధ్రవాళ్లు హైదరాబాద్‌లో నివాసాన్ని ఏర్పాటు చేసుకొంటున్నారు. అందరికీ హైదరాబాద్ ఫేవరెట్. ప్రతీనెలా ఎంతో మంది ఏపీ మంత్రులు, సీఎం కూడా హైదరాబాద్‌కు వస్తారు. అందుకే, ఏదైనా బిల్లు తీసుకొస్తున్నప్పుడూ కేవలం ఏపీ గురించే కాకుండా తెలంగాణ వైపునుంచి కూడా ఆలోచించాలని మేం విజ్ఞప్తి చేస్తున్నాం. దీనికి సంబంధించి నేనే స్వయంగా ఎన్నోమార్లు ప్రైవేటు బిల్లును ప్రతిపాదించా. ఏపీ పునర్నిర్మాణానికి మద్దతు ఇస్తున్నట్టే, తెలంగాణకు రావాల్సిన విభజన హామీలను, జాతీయ హోదాను కూడా నెరవేర్చాలని కోరుతున్నా. కాళేశ్వరానికి జాతీయ హోదా ఇవ్వండి ఏపీలోని ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చినట్టే, ఇటు తెలంగాణలోని ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరుతున్నా. ఐటీఐఆర్‌ను కూడా తెలంగాణకు తిరిగి కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నా. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ వంటి చట్టబద్ధమైన హామీలను ఇప్పటికైనా నెరవేర్చాలి. కేసీఆర్ ఆనాడు చెప్పినట్టు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే శరీరానికి రెండు కండ్లు వంటివి. కేంద్రం కూడా రెండు రాష్ట్రాలను సమానంగా చూడాలి.

# సొంత డబ్బా కొట్టుకోవడానికే గ్రామసభలు

**అశ్వారావుపేట/ అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 (పల్లె వెలుగు):**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలను గాలికొదిలేసి.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలు అంటూ సొంత డబ్బా కొట్టుకోవడానికే నిర్వహిస్తున్నారని రాష్ట్ర నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రెండున్నరేళ్లలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, అమలు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనను విస్మరించిందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన మండిపడ్డారు. దోచుకోవడం, జేబులు నింపుకోవడానికే పనిచేస్తున్న మంత్రివర్గం. రెండున్నరేళ్లలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ కుదేలయ్యాయి తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం మళ్లీ కేసీఆర్‌తోనే సాధ్యం. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలను గాలికొదిలేసి.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు అంటూ సొంత డబ్బా కొట్టుకోవడానికే నిర్వహిస్తున్నారని రాష్ట్ర నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రెండున్నరేళ్లలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, అమలు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనను విస్మరించిందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దోచుకోవడం, జేబులు నింపుకోవడానికే రాష్ట్రంలోని మంత్రివర్గం పని చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అసెంబ్లీలో ఆటలు ఆడటం, పాటలు పాడటం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా 'మెచ్చా' చేపట్టిన అభివృద్ధి పనులను కూడా రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పూర్తి చేయలేదని, కనీసం ఆసుపత్రిలో రోగులకు మందులు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ ఓటమిని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని, ఆయన పాలనలోనే తెలంగాణ సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.తెలంగాణ పర్యాటకం రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని, వచ్చే ఎన్నికల్లో మొదట ఓడిపోయేది పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డేనని ఆయన జోస్యం చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జేబులు నింపుకోవడానికే రాష్ట్రంలోని మంత్రివర్గం పని చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అసెంబ్లీలో ఆటలు



ఆడటం, పాటలు పాడటం తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా 'మెచ్చా' చేపట్టిన అభివృద్ధి పనులను కూడా రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పూర్తి చేయలేదని, కనీసం ఆసుపత్రిలో రోగులకు మందులు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ ఓటమిని రాష్ట్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని, ఆయన పాలనలోనే తెలంగాణ సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.తెలంగాణ పర్యాటకం రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని, వచ్చే ఎన్నికల్లో మొదట ఓడిపోయేది పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డేనని ఆయన జోస్యం చెప్పారు. వచ్చే ప్రసాదరావు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, కాసాని నాగశేష పద్మ, కాసాని చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

# వాహనదారులకు అవగాహన కల్పించని వైనం



**ఆదాయ వనరుగా ట్రాఫిక్ ఉల్లంఘనలు**

**ఖజానా నింపుకోవడంపైనే దృష్టి**

**సిటీబ్యూరో, ఏప్రిల్ 3 : (పల్లె వెలుగు):**

చలాన్ల బాదుడు.. జేబుకు చిల్లు ప్రభుత్వానికి ఇప్పుడు ట్రాఫిక్ ఉల్లంఘనల నుంచి వచ్చే జరిమానాలు ఆదాయ వనరుగా మారాయనే విమర్శలు వస్తున్నాయి. ఏకంగా 153 శాతం చలాన్ల రెవెన్యూను పెంచేశారని నివేదికలు చెబుతున్నాయి. జనవరి, 2025లో రూ. 108 కోట్లు చలాన్ల నుంచి ఆదాయం వస్తే..సంవత్సరం తిరిగే వరకు 2026 జనవరిలో రూ. 275 కోట్లకు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 153 శాతం ఈ రెవెన్యూను ప్రభుత్వం పెంచుకున్నట్లు ప్రజలలో చర్చ జరుగుతున్నది. ప్రభుత్వానికి ఇప్పుడు ట్రాఫిక్ ఉల్లంఘనల నుంచి వచ్చే జరిమానాలు ఆదాయ వనరుగా మారాయనే విమర్శలు వస్తున్నాయి. ఏకంగా 153 శాతం చలాన్ల రెవెన్యూను పెంచేశారని నివేదికలు చెబుతున్నాయి. జనవరి, 2025లో రూ. 108 కోట్లు చలాన్ల నుంచి ఆదాయం వస్తే..సంవత్సరం తిరిగే వరకు 2026 జనవరిలో రూ. 275 కోట్లకు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 153 శాతం ఈ రెవెన్యూను ప్రభుత్వం పెంచుకున్నట్లు ప్రజలలో చర్చ జరుగుతున్నది.(ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్‌లో వాహనం బయటకు తీయాలంటే ఎక్కడ ఏ ట్రాఫిక్ పోలీసులు కెమెరాతో ఫొటో తీస్తాడోననే భయంలో నగర వాసులు ఉన్నారు. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అవగాహన కార్యక్రమాల కంటే చలాన్లు వేయడం, వసూళ్లు చేయడంపైనే పోలీసులు ఎక్కువ దృష్టి పెడుతున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదాయంగా మార్చేశారా. ట్రాఫిక్ చలాన్లు అనేవి రోడ్డు భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా నిబంధనలు పాటించని వాహనదారులపై జరిమానాలు విధిస్తుంటారు. హెల్మెట్ లేకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ తదితర ఉల్లంఘనలపై ట్రాఫిక్ పోలీసులు చలాన వేస్తుంటారు. అయితే ట్రాఫిక్ రూల్స్ పాటించాలంటూ ప్రజలలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు తరచూ జరుగుతుండాలి. పాఠశాల స్థాయి నుంచి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన తేవడం, తల్లిదండ్రులతో పాటు పిల్లల్లోనూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడంపై చైతన్యం తీసుకొచ్చేలా అవగాహన కార్యక్రమాలు జరగాలి. కానీ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలను పక్కన పెట్టేశారని విమర్శలు వస్తున్నాయి. పేరుకు కార్యక్రమాలు చేస్తూ ఉన్నతాధికారుల వద్ద మార్కులు కొట్టేస్తూ ఆ విషయాన్ని ఇక క్షేత్ర స్థాయి అధికారులు పక్కన పెట్టేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కేవలం ట్రాఫిక్ చలాన్ల వసూళ్లు, ట్రాఫిక్ చలాన్లు వేయడమే తమ విధులు అన్నట్లుగా పోలీసులు వ్యవహరిస్తున్నారంటూ సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆరు గ్యారెంటీలు అందడం లేదు : రొడ్డ శారద

**మంచిర్యాల, ఏప్రిల్ 4 (పల్లె వెలుగు) :**


ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు సంచలన వ్యాఖ్యలు కొత్తగా కాంగ్రెస్‌లోకి వచ్చినోళ్లు, ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత పార్టీలో చేరినోళ్లు వేదికల మీద కూర్చొని పార్టీలో ముందు నుంచి ఉన్నోళ్లపై పెత్తనం చేస్తే కాంగ్రెస్ పార్టీ బతకదని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు వ్యాఖ్యానించారు. కొత్తోళ్లు పెత్తనం చేస్తే కాంగ్రెస్ బతుకదు.. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు సంచలన వ్యాఖ్యలు. కొత్తగా కాంగ్రెస్‌లోకి వచ్చినోళ్లు, ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత పార్టీలో చేరినోళ్లు వేదికల మీద కూర్చొని పార్టీలో ముందు నుంచి ఉన్నోళ్లపై పెత్తనం చేస్తే కాంగ్రెస్ పార్టీ బతకదని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు వ్యాఖ్యానించారు. ఇప్పుడు వచ్చినోళ్లు ఎవరైనా పార్టీ మీద ప్రేమతో, పార్టీ కోసం పనిచేసేందుకు రాలేదని దుయ్యబట్టారు. అధికారం ఉన్నదనే వచ్చారని, రేపు అధికార మార్పిడి జరిగితే వచ్చినోళ్లు ఎవ్వరూ ఉండరని చెప్పారు. ఎవరైతే పదిహేను, ఇరువై ఏండ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలుగా ఉన్నారో వాళ్లే ఉంటారని, వాళ్లే పని చేస్తారని పేర్కొన్నారు. మంచిర్యాలలోని ఎంఎన్‌ఆర్ గార్డెన్‌లో శుక్రవారం మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ హాజరైన ఈ కార్యక్రమంలో



జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వివేక్ వెంకటస్వామి, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ తదతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమక్ష్యంలోనే ప్రేమ్‌సాగర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం వేరు.. పార్టీ వేరు అని, పార్టీ కార్యవర్గంలో ముందు నుంచి కష్టపడిన వాళ్లకు గుర్తింపు ఇవ్వాలని సూచించారు. గత పది, ఇరవై ఏండ్లుగా జెండా పట్టి తిరిగిన వాళ్లకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలని, లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ఎవరూ పార్టీ కోసం పనిచేయరని హెచ్చరించారు. మంత్రి పదవి రాలేదన్న అసహనంతోనే పీఎస్‌ఆర్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారన్న ప్రచారం జరుగుతున్నది. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ.. అన్ని పార్టీల్లో గ్రూపులు ఉంటాయని, కాంగ్రెస్‌లో కూడా ఉన్నాయని చెప్పారు. మంత్రి పదవి విషయంలో వచ్చిన బేధాభిప్రాయాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇద్దరు నేతలు డీసీసీ మీటింగ్‌లో మాట్లాడిన తీరు మరోసారి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలోని లుకలుకలను బయటపెట్టింది. ఎమ్మెల్యేతో తగాదాల వల్లనే జీవన్‌రెడ్డి పార్టీ మారారు : మహేశ్‌కుమార్ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్‌రెడ్డి.. స్థానిక ఎమ్మెల్యేతో తగాదాల కారణంగానే పార్టీ మారారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. మంచిర్యాలలో వీడియాతో మాట్లాడా రు. జగిత్యాలలో జీవన్‌రెడ్డి, నిజామాబాద్‌లో సంజయ్ పార్టీలు మారుతున్నారని, దీనిపై మీ రు ఏమంటారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. జీవన్‌రెడ్డికి స్థానిక ఎమ్మెల్యేతో తగాదాలు ఉండి పార్టీ మారారని చెప్పారు. ఆయనకు ప్రభుత్వం చాలా అవకాశాలు ఇచ్చిందని, తాను సముదాయించే ప్రయత్నం చేశానని చెప్పారు. ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందడం లేదని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ రొడ్డ శారద పేర్కొన్నారు. తాను మున్సిపల్ ఎన్నికల్లో తిరిగినప్పుడు గ్యాస్ సబ్సిడీ పైసలు పడటం లేదని చాలామంది తనతో చెప్పారని వివరించారు. కేంద్రం నుంచి వచ్చే సబ్సిడీ తప్పితే రాష్ట్రం నుంచి ఎలాంటి సబ్సిడీ రావాడం లేదని ప్రజలు చెప్తున్నారని తెలిపారు. ఈ విషయంపై పార్టీ, ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

# చట్టబద్ధత తర్వాత ఘట్టమేంటి -పార్లమెంటు

**ఏప్రిల్ 4 (పల్లె వెలుగు):**



విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరా వతిని విభజన చట్టంలో చేరుస్తూ పుష్కర కాలం తర్వాతనైనా పార్లమెంటు ఉభయసభల్లో బిల్లు ఆమోదించడం హర్షనీయమైంది. ఇది చారిత్రా త్మక ఘట్టమని ఏపీ పాలక కూటమి సంబరాలు చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ మావిగన్ పేరుతో మరో కొత్త రాజధాని ప్రతిపాదన తెచ్చి విమర్శలు కొనితెచ్చుకుం టున్నారు. పార్లమెంటులోనూ వైసీపీ సభ్యులు బిల్లును వ్యతిరేకిస్తున్నాము గానీ అమరావతిని కాదని అస్పష్టంగా మాట్లాడారు. సభలో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్ సభ్యులు తమ తమ రాజకీయ అవసరాల ప్రకారం మాట్లాడి వ్యూహాలు బయట పెట్టుకున్నారు. ఒకరిద్దరు సీనియర్లు బాధ్యతా రహితంగా కులాల పేర్లు కూడా తీసుకొచ్చారు. ఇన్నిటి మధ్యనా చాలా తక్కువ మాట్లాడిందీ, కొత్తగా ఏమీ చెప్పంది కేంద్రం మాత్రమే. తాము నిమిత్తమాత్రులమైనట్టు కొందరు మాట్లాడితే తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లోనో, బీజేపీలోనో ప్రవేశించిన వారు పాత రాగాలే ఆలోపించారు. కిషనర్ రెడ్డి, లక్ష్మణ్ వంటివారు ఆవేశపూరితంగా మాట్లాడుతూ అసలు అంశాలు దాటేశారు. వాజ్‌పేయి హయాంలో మూడు రాష్ట్రాల ఏర్పాటుతో పాటు రాజధానుల నిర్ణయం అద్భుతంగా జరిగిపోయిందని పవన్ కళ్యాణ్ వంటివారు ప్రశంసలు కురిపిస్తున్నారు. 1953లో ఆంధ్రరాష్ట్రం స్వాతంత్రానికి ముందు తొలి భాషా రాష్ట్రంగా ఒరిస్సా ఏర్పడిన నాటి నుంచి కూడా పాలకులు రాష్ట్రాల ఏర్పాటు, రాజధానుల పట్ల అవకాశవాదంతో వ్యవహరించడం,కేంద్రం తన ప్రయో జనాలను బట్టి స్పందించడం జరుగుతూనే వస్తోంది. ఇప్పుడు చూస్తున్నది కూడా అందుకు మినహాయింపు కాదు. ఈ రచయిత గతంలో అమరావతిపై రాసిన పుస్తకానికి పెట్టిన అమరావతి అడుగులెటు? అనే శీర్షిక ఇప్పటికి ఆలోచించ వలసిందే. ఇప్పటివరకూ కేంద్రంలోని బీజేపీ రాజధానికోసం స్పష్టంగా తన పాత్ర వెల్లడించడం గానీ, రాష్ట్ర ప్రభుత్వం అందరితో అఖిలపక్షం నిర్వహించడం గానీ ఎప్పుడూ జరగలేదు. రెండు ప్రభుత్వాలలోనూ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(సిఆర్‌డిఏ) కమిషనర్లను కూడా కొనసాగించిన దానికంటే నిరంతరంగా మార్చిందే ఎక్కువ. వైసీపీ మూడు రాజధానుల ప్రహసనంలోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపరివిధాల మాట్లాడటంతో పారదర్శ కత అన్నది దాదాపు లేకుండా పోయింది.

# ఆర్టీఏ కార్యాలయాల్లో బ్రోకర్లదే హవా

**వికారాబాద్, ఏప్రిల్ 4: (పల్లె వెలుగు):**



జిల్లాలోని వికారాబాద్, పరిగి రవాణా శాఖ కార్యాలయాల్లో ఏజెంట్లదే హవా నడుస్తున్నది. ఆర్టీఏ కార్యాలయాల్లో లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల నిమిత్తం వచ్చే వారి కంటే ఏజెంట్లే ఎక్కువగా ఉంటున్నారు. లైసెన్సులు, రిజిస్ట్రేషన్లకు వెళ్లే వాహనాదారుల నుంచి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఏజెంట్లు. పట్టించుకోని అధికారులు. జిల్లాలోని వికారాబాద్, పరిగి రవాణా శాఖ కార్యాలయాల్లో ఏజెంట్లదే హవా నడుస్తున్నది. ఆర్టీఏ కార్యాలయాల్లో లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల నిమిత్తం వచ్చే వారి కంటే ఏజెంట్లే ఎక్కువగా ఉంటున్నారు. వారిని కాదని ఎవరైనా లైసెన్స్, రిజిస్ట్రేషన్లకు వెళ్తే ముప్పుతిప్పలు పెడుతున్నారని పలువురు వాహనదా రులు పేర్కొంటున్నారు. బ్రోకర్లు ప్రతి పనికి ఒక రేట్‌ను ఫిక్స్ చేసి మరీ వసూలు చేస్తూ.. వచ్చిన డబ్బులో ఆర్టీఏ అధికారులకు కొంత ముట్టజెప్పుతున్నారన్నా ఆరోపణలున్నాయి. ఆర్టీఏ కార్యాలయాలకు నేరుగా వెళ్లే వారికి ఏదో సాకు చెప్పి వారి ఫైల్‌ను పెండింగ్‌లో పెడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. అదే ఏజెంట్ల ద్వారా లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లకు వెళ్తే ధ్రువీకరణ పత్రాలు లేకున్నా పనులు జరుగుతున్నట్టు సమాచారం. ఆన్‌లైన్‌లో టూ వీలర్ లెర్నింగ్ లైసెన్స్ కోసం రూ.300, టూ వీలర్‌తో కలిపి ఫోర్‌వీలర్ అయితే రూ. 450 చెల్లించాల్సి ఉంటుంది. నెల నుంచి ఆరు నెలల్లోపు పర్మినెంట్ లైసెన్స్ కోసం టూ వీలర్ అయితే 1,035, టూ వీలర్‌తో కలిపి ఫోర్‌వీలర్ అయితే రూ. 1,350 చెల్లించాలి. ఆన్‌లైన్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకొని ఆర్టీఏ కార్యాలయాలకు వెళ్తే ఆధార్, ధ్రువీకరణ పత్రాలు లేవంటూ ఏదో కొర్రీ పెట్టి ఆ అప్లికేషన్‌ను వెనక్కి పంపిస్తున్నారు. అదే అదునుగా భావిస్తున్న ఏజెంట్లు అందిన కాడి కి దోచుకుంటున్నారు. లెర్నింగ్ లైసెన్స్‌కు రూ. 1,500–రూ.2వేలు, పర్మినెంట్ లైసెన్స్ కు రూ.3000–రూ. 4వేల వరకు వసూలు చేస్తున్నారు. ఒకవేళ లెర్నింగ్ టెస్టులో ఫెయిలైనా బ్రోకర్లను సంప్రదిస్తే క్షణాల్లో పనిని పూర్తి చేస్తున్నారు. కాకపోతే ఎలాంటి టెస్ట్‌లు లేకుండా లెర్నింగ్ లైసెన్స్ కావాలంటే దానికి అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. బ్రోకర్లు ఆర్టీఏ అధికారులకు మామూళ్లు ఇస్తుండడంతోనే చూసీచూడనట్లు వ్యవహస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మరోవైపు ఆర్టీఏ కార్యాలయాల్లో అవినీతిపై ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నా జిల్లాలో మాత్రం దర్జాగా ఏ జెంట్లతో కుమ్మక్కై ఆర్టీఏ యంత్రాంగం దం దా నడిపుస్తున్నదన్న ఆరోపణలున్నాయి. అధికారులకు ప్రతినెలా టార్గెట్లు..ఓ వైపు ఆర్టీఏ కార్యాలయాల్లో బ్రోకర్ల దందా కొనసాగుతుండగా మరోవైపు ఆర్టీఏ అధికారులు వాహనదారులపై తనిఖీల పేరిట కొర డా ఝులిపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రవాణా శాఖలో నెలనెలా టార్గెట్లు పెడుతుండడంతో వాహనదారుల జేబుకు చిల్లు పడుతున్నది. ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్‌ను అధిగమించకుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నారు. గతంలో వారంలో రెండు, మూడు రోజులు తనిఖీలు చేసే రవాణాశాఖ అధికారులు.. గతేడాదిగా నిత్యం తనిఖీలు చేస్తూనే ఉన్నారు. ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు జిల్లా మీదుగా వెళ్లే బీజాపూర్ హైవేతోపాటు జిల్లా అంతటా తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలో ఇద్దరు ఎంవీఐలు, ఇద్దరు ఏఎంవీఐలున్నారు. ప్రతి ఎంవీఐ ప్రతినెలా రూ.7.50 లక్షల చొప్పున.. ఏఎంవీఐ నెలకు రూ. 10 లక్షల చొప్పున చెల్లించాలని టార్గెట్‌గా పెట్టారు. ఎవరైతే టార్గెట్‌ను చేరుకోలేరో వారికి ఉన్నతాధికారులు మెమోలు జారీ చేస్తున్నట్టు తెలిసింది. వాహనాల ట్యాక్స్‌లతో ఫిట్‌నెస్ రెన్యువల్ లేని వాహనాలతో ఇతర ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు సంబంధించి తనిఖీలు చేస్తూ చలాన్లు విధిస్తున్నారు. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడంతో టార్గెట్స్ కూడా పెంచే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

# సాగునీటి సంఘాల బలోపేతమే లక్ష్యం

**పాడేరురూరల్, ఏప్రిల్ 4 (పల్లె వెలుగు):**

జిల్లాలో నీటి భద్రత, సాగునీటి సంఘాల బలోపేతమే లక్ష్యంగా అధికారులు 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ ఆదేశించారు. జిల్లాలో నీటి భద్రత, సాగునీటి సంఘాల బలోపేతమే లక్ష్యంగా అధికారులు 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ ఆదేశించారు. శనివారం ఆమె ఐటీడీఏ కార్యాలయం నుంచి అధికారులతో వర్చువల్‌లో మాట్లాడారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి 100 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. మొదటి వారంలో ఆరు రోజులు పనులు ఎంపిక చేయడం, ఉపాధి హామీ పథకంలో నిధులు సర్దుబాటు, పనులు ఎక్కడ చేపట్టాలో నిర్ణయించడం, తదుపరి ఐదు రోజుల్లో పనులకు అనుమతులు మంజూరు చేయడం. 80 రోజుల్లో పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జలవనరులు శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల ఉమ్మడి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ విద్యాసాగర్‌రావు, వివిధ శాఖల అధికారులు రాజేశ్వరరావు, ఎస్‌బీఎస్.నందు, బాలకర్ణ, శ్రీనివాసరావు, జయరాజ్ పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluqunews9@gmail.com